ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

బుధవారం 16 సెప్టెంబర్ 2026 | Wednesday 16 Septembar 2026 | హైదరాబాద్ Hyderabad
సంపుటి: 28 సంచిక: 154 | Vol.No 28 Issue No .154
పేజీలు: 12+12 | వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in



అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం  కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674


# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి..

- ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-Vతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రిని పునరుద్ధరించండి
- టూరిజం, ఎడ్యుకేషన్ రంగాల్లో సహకరించండి





హైదరాబాద్, సెప్టెంబర్ 15: భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎను కోరారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-Vతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, అగా ఖాన్ ఫౌండేషన్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ తండ్రి, దివంగత ఆగా ఖాన్-IV మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఫౌండేషన్ తరపున చేపడుతున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకుని ఇటీవలే ప్రారంభించుకున్న విషయాన్ని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎకు సీఎం గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో పునరుద్ధరించిన కుతుబ్ షాహీ టూంబ్స్ ప్రారంభోత్సవంలో తాము కలిసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు.

**మూసీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి**

మూసీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-Vకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసా,

మిగతా 2లో..

## దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు
- ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్, సెప్టెంబర్ 12 : తెలంగాణలో కొత్త పించన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖారారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన

మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ కానుక..

- అదనంగా 5 లక్షల ఇళ్లు మంజూరు
- ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్ల కేటాయింపు
- తెలంగాణకు 2 లక్షల ఇళ్లు
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులకు ఇళ్ల నిర్మాణానికి అవకాశం



హైదరాబాద్, సెప్టెంబర్ 15: ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద తెలుగు రాష్ట్రాలకు అదనంగా మరో 5 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఇప్పటికే కేటాయించిన ఇళ్లకు అదనంగా ఈ ఇళ్లను అందించనుంది.

మిగతా 2లో..

## నా పీఆర్‌ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు: కేటీఆర్

*రేవంత్ పాలనతో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని మండిపాటు*



హైదరాబాద్, సెప్టెంబర్ 15: హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది గుండాలు లోపలికి చొరబడి పక్కా

మిగతా 2లో..

## పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి



న్యూఢిల్లీ సెప్టెంబర్ 15: న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాలు పరస్పరం ఆందోళనలను అర్థం చేసుకుని, సున్నితత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. "పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం" అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని,

మిగతా 2లో..

## కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే..

- మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి
- పార్టీ హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని స్పష్టీకరణ
- సీఎం రేవంత్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని వ్యాఖ్య
- ప్రభుత్వం, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడి
- పార్టీ సమస్యలను అంతర్గత వేదికల్లోనే చర్చించాలని సూచన



హైదరాబాద్, సెప్టెంబర్ 15:కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు

## హైదరాబాద్‌లో ఉపరాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు



హైదరాబాద్, సెప్టెంబర్ 15:సెప్టెంబర్ 17 వ తేదీన హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ఈనెల 17 న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో

మిగతా 2లో..

## మనం ఇంకా సిద్ధం కాలేదు.. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్



హైదరాబాద్, సెప్టెంబర్ 15:టెక్నాలజీ రంగంలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఏఐ' పురోగతి వేగాన్ని కొంతమేర తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ

మిగతా 2లో..

## యూపీఐ చెల్లింపులను భరించలేనివిగా మార్చొద్దు

- మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ హితవు




న్యూఢిల్లీ సెప్టెంబర్ 15: భారతదేశంలో డిజిటల్ చెల్లింపులకు వెన్నెముకగా మారిన యూపీఐ (UPI) వ్యవస్థపై అదనపు భారం మోపే

మిగతా 2లో..

## హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక

- 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలి
- కేంద్ర సహకారంతో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల నిర్మాణం
- గృహ నిర్మాణ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి, సెప్టెంబర్ 15 : రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని సంతృప్తి స్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గృహ నిర్మాణ శాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్, పీఎం జన్ మన్ సహా వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణాన్ని వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 1.5 లక్షల ఇళ్లను పట్టణ ప్రాంతాల్లోనూ నిర్మాణం చేయాలని సీఎం సూచించారు. డిసెంబరు 2026 నాటికల్లా 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లు పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. పీఎంఏవై 1.0, పీఎంఏవై

మిగతా 2లో..

## మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి లొంగుబాటు

- నిజామాబాద్ సీపీ ముందు లొంగిపోయిన నక్కా సుశీల
- మరో ముగ్గురు తెలంగాణ నేతలే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి



నిజామాబాద్ , సెప్టెంబర్ 15 :దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదంలో అత్యంత కీలక పాత్ర పోషించిన సీనియర్

మిగతా 2లో..

## ఆళ్ల నాని హఠాన్మరణం.. పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

*నాని కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతి*



అమరావతి, సెప్టెంబర్ 15 : ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల నాని హఠాన్మరణం చెందడం తెలిసిందే. ఆయన ఆకస్మిక మరణ వార్త

మిగతా 2లో..

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి..

## మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి లొంగుబాటు

నాయకురాలు, డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి (అలియాస్ లత/లలిత/రేలా/జ్యోతి) లొంగిపోయారు. నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఎదుట ఆమె మంగళవారం అధికారికంగా లొంగిపోయారు. సుశీల సరెండర్‌తో మావోయిస్టుల పునర్నిర్మాణ సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, ఇది రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద పతనానికి ముగింపు దశగా నిలిచిందని పోలీసులు అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో 2026 సంవత్సరం తెలంగాణ పోలీసు శాఖ పోరాటంలో ఒక కీలక మలుపుగా మారింది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ), గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల సమన్వయంతో సాగించిన వ్యూహాత్మక చర్యల వల్ల ఈ ఏడాది ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో మొత్తం 266 మంది అజ్ఞాత మావోలు హింసామార్గాన్ని వీడి లొంగిపోయారు. ఈ ఏడాది లొంగిపోయిన వారిలో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 25 మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు/సభ్యులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరితో పాటు 94 మంది ఏరియా కమిటీ సభ్యులు, 131 మంది సాధారణ మావోయిస్టులు లొంగిపోవడంతో పార్టీ నెట్‌వర్క్ అగ్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పూర్తిగా ఛిన్నాభిన్నమైందని వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణకు చెంది బయటి రాష్ట్రాల్లో పనిచేస్తున్న ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు (గణపతి), జడె రత్నబాయి (సుజాత), వార్త శేఖర్ (మంగు) అనే ముగ్గురు నేతలు మాత్రమే అజ్ఞాతంలో మిగిలారని పోలీసులు ధ్రువీకరించారు. సుశీల రాణి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ పూర్తిగా బలహీన పడిందని... అజ్ఞాతంలో ఉన్న మిగిలిన వారందరూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న లొంగుబాటు, పునరావాస విధానాన్ని ఉపయోగించుకుని సాధారణ జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## ఆళ్ల నాని హఠాన్మరణం.. పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

రాష్ట్ర రాజకీయ వర్గాలను విషాదంలో ముంచింది. ఏలూరుకు చెందిన కీలక నేతగా, సౌమ్యుడిగా పేరున్న ఆళ్ల నాని మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. ఆళ్ల నాని మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన హఠాన్మరణం తనను ఎంతో బాధించిందని అన్నారు. "మూడు పర్యాయాలు ఏలూరు శాసనసభ్యునిగా, ఒకసారి ఎమ్మెల్సీగా ప్రజలకు సేవలు అందించారు నాని గారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. నాని గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పవన్ కల్యాణ్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆళ్ల నాని రాజకీయ ప్రస్థానం ఏలూరు కేంద్రంగా కొనసాగింది. ఆయన ఏలూరు శాసనసభ నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. గతంలో ఒకసారి ఎమ్మెల్సీగా కూడా ప్రజాసేవ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో కీలకమైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, ఉప ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారు.

## పరస్పర సున్నితత్వం పాటించాలి

భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు. భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.

## కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే..

తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. "పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.

## హైదరాబాద్‌లో ఉపరాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొనడానికి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ వస్తున్నారని తెలిపారు. 17 న ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ కు చేరుకొని ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖలు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నాయని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ , డీజీపీ సీవీ ఆనంద్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, హైదరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమీషనర్లు సజ్జనార్, సుమతి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నా పీఆర్‌ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు: కేటీఆర్

ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉదయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ కానుక..

ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షలు, తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించింది. ఈ నిర్ణయంతో రెండు రాష్ట్రాల్లోని ఇళ్లు లేని పేద కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హత ఉన్న కుటుంబాలు సొంతింటి నిర్మాణానికి కేంద్రం అందించే సాయాన్ని పొందే అవకాశం ఉంటుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద భారీగా ఇళ్లను కేటాయించిన కేంద్రం.. తాజాగా మరో 5 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపింది. కొత్త కేటాయింపులతో మరింత మంది నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరే అవకాశం ఉంది. త్వరలో జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది. అర్హతలు, ఎంపిక విధానం, లబ్ధిదారుల జాబితాకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నారు. అర్హత ఉన్న కుటుంబాలు ప్రభుత్వ ప్రకటనలపై దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

## యూపీఐ చెల్లింపులను భరించలేనివిగా మార్చొద్దు

చర్యలకు కేంద్ర ప్రభుత్వం దూరంగా ఉండాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. 2,000కు పైబడిన యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (MDR) పెంపునకు కేంద్రం మార్గం సుగమం చేస్తోందని ఆ పార్టీ విమర్శించింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ పెంచితే వినియోగదారులు నేరుగా చెల్లించకపోయినా, ఆ భారాన్ని వ్యాపారులు చివరకు వస్తువులు, సేవల ధరల పెంపు రూపంలో వినియోగదారులపై మోపే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న చిన్న వ్యాపారులపై మరింత భారం వేయడం సరికాదని తెలిపింది. వ్యాపారులు, సామాన్య వినియోగదారులు ఇద్దరికీ నష్టం కలిగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావద్దని కాంగ్రెస్ సూచించింది. దేశంలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించాలంటే యూపీఐని జీరో-ఎండీఆర్ విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేసింది.

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి..

మూసా నదుల సంగమంగా ఏర్పడిన మూసీ ఆక్రమణలకు గురికావడంతో పాటు కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. మూసీని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని సీఎం కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ ఆసక్తి

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎ ఆసక్తి కనబరిచారు. ఫ్యూచర్ సిటీని ఎక్కడ నిర్మిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందుకోసం సింగపూర్ కంపెనీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందని వివరించారు. ఫ్యూచర్ సిటీని నెట్-జీరో సిటీగా ఏర్పాటు చేస్తామని, దాదాపు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఉంటుందని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎకు తెలిపారు. ఇప్పటికే అమెజాన్ వంటి ప్రముఖ సంస్థలు ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం వెల్లడించారు.

### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రస్తుతం 2.5 శాతం ఉందని, దాన్ని 10 శాతానికి పెంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను



నిర్వహించనున్నట్లు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎకు సీఎం తెలిపారు. సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ సీఎం ఆహ్వానించారు. సమ్మిట్‌లో 100కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటారని, వ్యాపార అవకాశాల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని సీఎం వివరించారు.

### విద్యా, పర్యాటక రంగాల్లో సహకారంపై చర్చ

ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు రామకృష్ణారావు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎకు వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి అంగీకరించాయని ఆయన తెలిపారు. మరోవైపు, ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కోరారు. పర్యాటక రంగంలో ఆఅగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గుర్తు చేశారు. భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని ఆమె కోరారు.

## దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారు. అర్హులైన వారికి దసరా నుంచి పింఛన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికేట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కవకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక గీత, చేనేత, ఫైలిరియా, డయాలసిస్ వర్గాలకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి ధృవీకరణ పత్రాలు పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ధ్రువీకరణ పత్రాల అవసరం లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే ఆ తర్వాత ధృవీకరణ సమయంలో పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడే పింఛన్లకు అర్హత సాధిస్తారు. అధికారులో క్షేత్రస్థాయిలో పర్యటించి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ఇతర ఆధారాలను పరిశీలించనున్నారు. అనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం 2.50 లక్షల పింఛన్లకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అంతమంది అర్హులను మాత్రమే ప్రస్తుతం ఎంపిక చేయనున్నారు. ప్రాధాన్యత వారీగా పూర్తి అర్హతలు ఉన్నవారిని ఎంపిక చేయనున్నారు. దసరా నుంచి కొత్త ఫించన్లను అందనుడటంతో అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తుది జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించాక పింఛన్లను పంపిణీ చేయనున్నారు.

## మనం ఇంకా సిద్ధం కాలేదు..
## ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

సాంకేతికత తీసుకురాబోయే భారీ మార్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచం ఇంకా సిద్ధంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక అంశాలను పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది గతంలోని పర్సనల్ కంప్యూటర్లు లేదా ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణల కంటే భిన్నమైనదని, ఇది సమాజంలో లోతైన మార్పులకు కారణమవుతుందని బిల్ గేట్స్ వివరించారు. "ఇంత వేగవంతమైన, విస్తృతమైన మార్పులకు మనం ఇంకా సంసిద్ధం కాలేదు. నిరంతరం ఆవిష్కరణలను ప్రోత్సహించే నేనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యంగా అనిపించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో ఏఐ ఆధారిత సైబర్ దాడుల రూపంలో పెను ముప్పు పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలోనే, స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ మోడల్స్ నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు వచ్చిన 'హగ్గింగ్ ఫేస్ ఘటన'ను ఆయన ప్రస్తావించారు. ఇటీవల టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ వంటి టెక్ దిగ్గజాలు సైతం ఏఐ అభివృద్ధి వేగం పట్ల ఇటువంటి ఆందోళనలనే వ్యక్తం చేశారు. ఇప్పుడు బిల్ గేట్స్ కూడా వారి వాదనతో ఏకీభవించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు, ఏఐ వల్ల అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయని గేట్స్ ఫౌండేషన్ విశ్వసిస్తోంది. తమ 'గోల్‌కీపర్స్ రిపోర్ట్'లో పేర్కొన్నట్లుగా, ఏఐని సరైన మార్గంలో నడిపిస్తే, అది సామాజిక సమానత్వాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనంగా మారుతుందని వెల్లడించింది. ఈ దిశగా, సమానత్వంతో కూడిన ఏఐ అభివృద్ధి కోసం తమ ఫౌండేషన్ 1 బిలియన్ డాలర్లను కేటాయించినట్లు స్పష్టం చేసింది.

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

### రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం





అమరావతి, సెప్టెంబర్ 15 : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు సాయంత్రం 6.20 గంటలకు శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.

*తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం*

బుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అధికారులతో సమావేశమవుతారు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

## పసుపులతో శుద్ధి కేసులో ఆరుగురు అరెస్ట్

### -14 రోజులు రిమాండ్ జైలుకు తరలింపు




సంగారెడ్డి డెస్క్, విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 15: మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ ప్రాంతాలలో వద్ద పసుపు నీటితో శుద్ధి చేసిన ఘటనపై పోలీసులు ఏడుగురు అరెస్టు చేశారు. వరద రాజాపూర్, మాజీ సర్పంచ్ ప్రవీణ్ తో పాటు భాను, మల్లేశం, ఐలయ్య, అర్కల రాజు , అమరేందర్, కూడా అది రాజులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై దళిత సంఘాల నేతలు కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ ఏసిపి మర్కూర్ పోలీస్ స్టేషన్లో ఐదు ఫిర్యాదులు చేశారు ప్రభుత్వ ఆదేశాలతో చేసిన పోలీసులు సెల్ఫోన్ సిగ్నల్ ఆధారంగా నిందితుల ఆచూకీని గుర్తించినట్లు సమాచారం విజయవాడలోని ఓ లాడ్జిలో ఉన్న ఏడుగురు అదుపులోకి తీసుకొని గజ్వేల్ కు తరలించారు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారు అనంతరం వారిని సిద్ధిపేట జైలుకు తరలించారు. బలో ఇద్దరు నిందితులు బాలమని కనకయ్య కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక

2.0, పీఎం జన్ మన్ పథకాల కింద రాష్ట్రంలో 18.72 లక్షల ఇళ్ల మంజూరు కాగా.. ఇప్పటి వరకూ 13.20 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ పరిధిలో మొత్తం 16.11 లక్షల ఇళ్లకు గానూ ఇప్పటికే 11.31 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గానూ 1.88 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని సీఎంకు వివరించారు. 2027 డిసెంబరు నాటికి 75 వేల కొత్త గృహాలను మంజూరు అయ్యేలా చూడటంతో పాటు 1.5 లక్షల ఇళ్లను పైప్ లైన్ లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికి సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన కేటాయింపులు పొందాలని సీఎం స్పష్టం చేశారు.

ఉచిత ఇళ్ల స్థలాలపై ప్రత్యేక కార్యాచరణ

ఇంటి స్థలాలు లేని కుటుంబాల వాస్తవ డిమాండ్‌ను గుర్తించేందుకు ఆర్టీజీఎస్ సహా ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖల నుంచి డేటాను అనుసంధానం చేసుకుని డూప్లికేషన్ లేకుండా అర్హులను గుర్తించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక లబ్ధిదారుల జాబితాలను ప్రచురించి అభ్యంతరాలను స్వీకరించి పారదర్శకంగా పరిష్కరించిన అనంతరం తుది జాబితాలను ఖరారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న లే అవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరానికి అనుగుణంగా 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఖాళీ స్థలాల గుర్తింపు, అర్హులైన లబ్ధిదారులకు మ్యాపింగ్, నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సీఎం సూచించారు. కుప్పం నియోజకవర్గంలోనూ సాచురేషన్ విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో అందరికీ ఇళ్లు లక్ష్యాన్ని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

### పారిశ్రామిక టౌన్ షిప్ ల నిర్మాణం

కేంద్ర సహకారంతో వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక టౌన్ షిప్ లను నిర్మించే అంశంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. రాష్ట్రంలోని శ్రీసిటీ సహా వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగేందుకు ఆస్కారం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ ఏపీఐఐసీతో సమన్వయం చేసుకుని ఈ టౌన్ షిప్ ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హౌసింగ్ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సంపాదకీయం

## బ్రిక్స్‌కు సరికొత్త దిశ..

ప్రపంచ ఆర్థిక, రాజకీయ యవనికపై శరవేగంగా మారుతున్న సమీకరణల నడుమ భారత్ మరో చారిత్రక ఘట్టానికి ఆతిథ్యమిస్తోంది. ఢిల్లీ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు విశ్వశాంతికి, ప్రపంచ మానవాళి సంక్షేమానికి సరికొత్త దిశను నిర్దేశిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ... ఆహారం, ఇంధనం, ఆరోగ్యం, విపత్తుల నిర్వహణ, కీలకమైన సరఫరా వ్యవస్థల పరిరక్షణే లక్ష్యంగా ఈ రెండు రోజుల సదస్సు సాగుతుంది. సవాళ్లతో కూడుకున్న ప్రపంచ పరిస్థితులలో ఒక బలమైన అనుసంధానకర్తగా తన నాయకత్వాన్ని చాటుకునేందుకు భారత్ ముందుకు సాగుతుంది. మరోవైపు ఈ ఏడాది బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం చారిత్రాత్మకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. బ్రిక్స్ ఏర్పడి 20 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో.. ఈ వేదిక ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెడుతోందన్నారు. 20 ఏళ్ల వయసు మానవ జీవితంలో పరిపక్వత, బాధ్యతలు పెరిగే దశకు సంకేతమని.. అదే విధంగా బ్రిక్స్ కూడా తన పరిణతి దశకు చేరుకుందని ప్రధాని వ్యాఖ్యానించారు. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ వేదికపై బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ఎవరికీ వ్యతిరేకంగా కాకుండా.. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలన్నదే బ్రిక్స్ విధానంగా ఉండాలని ఆయన అన్నారు. సభ్య దేశాల మధ్య ఐక్యత, ఏకాభిప్రాయాన్ని స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రసంగంతో ప్రారంభమైంది. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ నిర్వహిస్తున్న నేపథ్యంలో.. ప్రపంచ పాలనలో సంస్కరణలు, గ్లోబల్ సౌత్‌కు సముచిత ప్రాతినిధ్యం, ఆర్థిక సంస్థల్లో మార్పులు వంటి అంశాలపై ప్రధాని మోదీ తన ప్రసంగంలో స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాబోయే 20 ఏళ్లకు బ్రిక్స్ ఒక కొత్త, ప్రతిష్టాత్మక అజెండాతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్ బ్రిక్స్ అధ్యక్షత ప్రజా కేంద్రిత, మానవతా ప్రథమ విధానం ఆధారంగా కొనసాగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. సౌలభ్యం, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వం తమ ప్రాధాన్యతలని వెల్లడించారు. ప్రపంచ పాలనలో సంస్కరణలకు సంబంధించి సమగ్ర రోడ్‌మ్యాప్ రూపొందించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రోడ్‌మ్యాప్‌కు ప్రాతినిధ్యం, స్పందన/ జవాబుదారీతనం, నియమాల రూపకల్పన అనే మూడు అంశాలు ప్రాతిపదికగా ఉండాలని సూచించారు. ప్రపంచ వ్యవస్థలో అన్ని దేశాలకు సముచిత ప్రాతినిధ్యం ఉండాలని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలు మరింత సమగ్రంగా ఉండాలని ఆయన అన్నారు.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలను ఇకపై వాయిదా వేయకూడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఈ అంశంపై చర్చలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నిర్దిష్ట కాలపరిమితి, స్పష్టమైన ఫలితాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పరిస్థితులు మారుతున్నప్పటికీ అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్య వ్యవస్థ మాత్రం మార్పులకు అనుగుణంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్న దేశాలకు గ్లోబల్ ఎకనామిక్ గవర్నెన్స్‌లో తగిన పాత్ర లభించాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో ఓటింగ్ హక్కులు, నాయకత్వ పదవులు, విధాన ప్రాధాన్యతలు నేటి ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ ఆర్థిక వృద్ధికి కీలకంగా ఉన్న దేశాలు.. ప్రపంచ ఆర్థిక పాలనను రూపొందించే ప్రక్రియలో కూడా తగిన స్థానం పొందాలని స్పష్టం చేశారు.రాబోయే 20 ఏళ్లకు కొత్త, ప్రతిష్టాత్మక అజెండాతో బ్రిక్స్ ముందుకు సాగాలని ప్రధానమంత్రి మోదీ ప్రతిపాదించారు. ప్రతి ఏడాది బ్రిక్స్ అధ్యక్ష పదవి మారుతున్నప్పటికీ.. దీనివల్ల సంస్థాగత కార్యక్రమాల వేగం తగ్గకూడదన్నారు. ఇందుకోసం 'కొనసాగింపు మరియు అమలు యంత్రాంగం' ఏర్పాటు చేయాలని భారత్ ప్రతిపాదిస్తోందని తెలిపారు. దీని కింద బ్రిక్స్ కార్యక్రమాలు, నిర్ణయాలు, ఫలితాలను ట్రోయికా ద్వారా పర్యవేక్షించవచ్చని సూచించారు. ప్రపంచ సంక్షోభాలను ఎదుర్కొనే విషయంలో గ్లోబల్ సౌత్ దేశాలు ముందువరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియల్లో మాత్రం వెనుకబడి ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ.. 'విశేషాధికారాల పిరమిడ్'ను 'భాగస్వామ్య వేదిక'గా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రతి దేశం గొంతు వినిపించేలా, ప్రతి సభ్యుడికి భాగస్వామ్యం ఉండేలా ప్రపంచ వ్యవస్థ మారాలని అన్నారు. అంతర్జాతీయ నిర్ణయాల్లో మానవాళి అభివృద్ధినే కేంద్రంగా ఉంచాలని ప్రధాని స్పష్టం చేశారు.మొత్తంగా.. బ్రిక్స్ 20 ఏళ్ల ప్రయాణాన్ని కొత్త దశగా అభివర్ణించిన ప్రధాని మోదీ.. రాబోయే రెండు దశాబ్దాలకు సంస్థను మరింత ప్రభావవంతమైన, సమగ్ర, ఫలితాల ఆధారిత వేదికగా మార్చేందుకు భారత్ తరఫున పలు కీలక ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా సంస్కరణలు, గ్లోబల్ ఆర్థిక సంస్థల్లో మార్పులు, గ్లోబల్ సౌత్‌కు సముచిత ప్రాతినిధ్యం వంటి అంశాలపై మోదీ ప్రసంగం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏదేమైనా ఈసారి భారత్ లో జరిగే ఈ సదస్సుపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నేడు రెండవ రోజు జరిగే పరిణామాలపైనే ఎక్కువగా దృష్టి సారించ వచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు

# కోయిలకొండలో ప్రభుత్వ సేవలపై కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీలు

### ఎం.పి.డి.ఓ కార్యాలయం, సి.హెచ్.సి, బి.సి బాలుర సంక్షేమ వసతి గృహం, జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల్లో విస్తృత పరిశీలన

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర)కోయిలకొండ మండల పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి.హెచ్.సి), బి.సి బాలుర సంక్షేమ వసతి గృహం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాలు, సంస్థల్లో అందుతున్న సేవలు, సిబ్బంది హాజరు, వైద్య సేవలు, మందుల లభ్యత, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, పారిశుద్ధ్య పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు.ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పిటిషన్లు, సిబ్బంది హాజరు పరిశీలనముందుగా ఎం.పి.డి.ఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన పిటిషన్లు, దరఖాస్తులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆన్‌లైన్‌లో నమోదవుతున్న హాజరు వివరాలను తనిఖీ చేశారు. డైలీ సిట్యుయేషన్ రిపోర్ట్ (డి.ఎస్.ఆర్), ఫేస్ రికగ్నిషన్ ద్వారా నమోదవుతున్న హాజరు వివరాలను ఎం.పి.డి.ఓ లాగిన్‌లో పరిశీలించారు.అనంతరం కార్యాలయానికి వచ్చిన బూరుగుపల్లి సర్పంచ్‌తో కలెక్టర్ మాట్లాడి గ్రామంలో పెండింగ్ బిల్లులు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, నిధుల వినియోగం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.గ్రామీణ యాప్‌లో నమోదైన వివరాలు, వివిధ పథకాల అమలు, నిధుల వినియోగానికి సంబంధించిన అంశాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత వివరాలను ఎం.పి.డి.ఓ ద్వారా సర్పంచ్‌కు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.సర్పంచ్ తెలిపినచెక్కులపై సంతకాల సమస్యపై ఉపసర్పంచ్‌ను పిలిపించి మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎం.పి.డి.ఓకు సూచించారు.సి.హెచ్.సిలో



వైద్య సేవలు, మందుల లభ్యతపై ఆరాఅనంతరం జిల్లా కలెక్టర్ సి.హెచ్.సిసందర్శించి ఆసుపత్రిలోని రిజిస్టర్లు, మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు.కొంతమంది రోగులు ఐరన్ మాత్రలు, ఇన్సులిన్ ఇంజెక్షన్లు అందుబాటులో లేవని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ వెంటనే స్పందించారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి ఇన్సులిన్‌ను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు వెంటనే స్పందించి ఇన్సులిన్‌ను తెప్పించి సంబంధిత రోగికి అందించారు.ఆసుపత్రిలో అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మందుల స్టాక్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.బి.సి బాలుర సంక్షేమ వసతి గృహంలో వసతులు, ఆహారం పరిశీలనఅనంతరం కలెక్టర్ బి.సి బాలుర సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సిబ్బంది, స్టోర్‌రూమ్, ఆహార సరుకుల నిల్వలను పరిశీలించారు. పప్పు, ఇతర సరుకుల నిల్వలను పరిశీలించి, వాటిని విద్యార్థులకు సక్రమంగా అందిస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని ఆరా తీసిన కలెక్టర్, ఉదయం అందించిన అల్పాహారం వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు.పాఠశాలలో పారిశుద్ధ్యం, విద్యార్థుల సౌకర్యాల పరిశీలనఅనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశీలించారు. దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిస్తున్నారా, గతంలో ఎప్పుడు ఫాగింగ్ చేపట్టారనే వివరాలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు.అక్కడ ఉన్న సర్పంచ్‌ను పంచాయతీ కార్యదర్శి క్రమం తప్పకుండా విధులకు హాజరవుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.10వ తరగతి తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తరగతి గదిలో ఫ్యాన్ పనిచేయకపోవడాన్ని గమనించిన ఆమె, వెంటనే మరమ్మతులు చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచి వాతావరణంలో విద్యాబోధన జరిగేలా చూడాలని సూచించారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు లేకుండా చూడాలని, మురుగు కాలువలను నిత్యం శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మత్తు పదార్థాలు విక్రయించకుండా అప్రమత్తంగా ఉండాలిపాఠశాల సమీపంలోని చిన్న దుకాణాన్ని కూడా కలెక్టర్ పరిశీలించి అక్కడ విక్రయిస్తున్న సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు సంబంధించిన పదార్థాలు విక్రయించకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో కోయిలకొండ ఎం.పి.డి.ఓ ధనుంజయరావు, ఇతర మండల అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో గణపతికి ప్రత్యేక పూజలు



మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన శ్రీ గణపతి విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె సూచించారు.జిల్లాలో వినాయక చవితి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించి పండుగను సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయిశివాని, క్లాస్-4 ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నరేందర్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కాప్రా ప్రెస్ క్లబ్‌లో వినాయక చవితి వేడుకలు..!

### ఆధ్యాత్మికతతో పాటు జర్నలిస్టుల ఐక్యత, సామాజిక స్ఫూర్తిని చాటిన వేడుకలు..!

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి..!



కాప్రా/ సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర ప్రతినిధి) :వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ సభ్యులు ఒక చోట చేరి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు పాత్రికేయుల ఐక్యత, సోదరభావం, సామాజిక స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమం కొనసాగింది. వేడుకల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వినాయకుడికి పుష్పాలు, పండ్లు, ఉండ్రాళ్లు తదితర సంప్రదాయ నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నేశ్వరుడిని జ్ఞానం, విజ్ఞానం, శ్రేయస్సును ప్రసాదించే దేవుడిగా కొలుస్తారని, ప్రతి శుభకార్యానికి ముందు వినాయకుడిని పూజించడం ఆనవాయితీగా వస్తోందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు ఆధ్యాత్మికంగానే కాకుండా సాంస్కృతికంగా కూడా ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విఘ్నేశ్వరుడిని జ్ఞానం, విజ్ఞానానికి ప్రతీకగా భావిస్తామని, జీవితంలో ఎదురయ్యే విఘ్నాలను తొలగించి సుఖ సంతోషాలు, ఐశ్వర్యం, ఆయురారోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తామని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా సమాజంలో సానుకూలత, ఐక్యత, సోదరభావం పెంపొందేలా ప్రతి ఒక్కరూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. పాత్రికేయులందరూ కలిసి ఒకే వేదికపై పూజా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా పరస్పర ఆత్మీయత



మరింత బలపడిందన్నారు. పూజా కార్యక్రమంలో భాగంగా వినాయకుడికి వివిధ రకాల పుష్పాలు, పండ్లు, ఉండ్రాళ్లు తదితర నైవేద్యాలను సమర్పించారు. సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహిస్తూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు కోరారు. అనంతరం పాల్గొన్న జర్నలిస్టులు, భక్తులు, ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రసాదం పంపిణీ చేశారు. కాప్రా సర్కిల్‌కు చెందిన పలువురు జర్నలిస్టులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ప్రెస్ క్లబ్ ప్రాంగణం భక్తి వాతావరణంతో కళకళలాడింది. వినాయక చవితి సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఎర్రని తివాచీలు, చెట్ల ఆకుల కొమ్మలు తీగలతో అందంగా అలంకరించారు. ఈ వేడుకలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమానికే పరిమితం కాకుండా స్థానిక జర్నలిస్టుల మధ్య ఐక్యత, పరస్పర సహకారం, సామాజిక బాధ్యతను చాటిచెప్పేలా జరిగాయి.విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో జ్ఞానం, శ్రేయస్సు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, సమాజంలో శాంతి, ఐక్యత నెలకొనాలని ప్రెస్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్‌తో పాటు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్ర మోహన్, సలహాదారులు బెలిదె అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శనిగరం అశోక్,మాజీ అధ్యక్షుడు పటేల్ నరసింహ, మాజీ కోశాధికారి యాటరాజు, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, ఉపాధ్యక్షులు యావాపురం రవి, గోవిందుకుంట్ల ఆంజనేయులు, కోశాధికారి రామచంద్ర మూర్తి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా తొడుపునూరు బాలకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు పలుగుల పవన్, బస్వంత్ రెడ్డి, సింగం రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర): వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతోపాటుభూసారంపరిరక్షించబడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సిద్ధమైన ఇన్‌పుట్‌ల తయారీ, వినియోగంపై దృష్టి సారించాలనిసూచించారు. దశలవారీగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అలవాటు చేసుకుంటూ ఎన్ ఎం ఎన్ ఎఫ్ లక్ష్యాల సాధనలో రైతులంతా చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏడీఏ విజయేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణాధికారులు,పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఓపి విగ్రహాలను నిషేధించాలి

### నార్కట్ పల్లి ని కాపాడాలి

### వచ్చే ఏడాది నుంచి పిఓపి విగ్రహాలకు అనుమతులు ఇవ్వొద్దు

### మట్టి గణపతులనే ప్రోత్సహించాలి: బీజేపీ మండల కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్

కల్వకుర్తి సెప్టెంబర్ 14 (విజన్ ఆంధ్ర): ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)తో తయారు చేసే వినాయక విగ్రహాలను వచ్చే ఏడాది నుంచి పూర్తిగా నిషేధించాలని బీజేపీ మండల కార్యదర్శి కోరారు. స్థానిక చెరువులు, కాలువల్లో పీఓపీ విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. భూగర్భ జలాల నాణ్యతపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. గతంలో వినాయక విగ్రహాలను దిండి, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి దూర ప్రాంతాల్లో నిమజ్జనం చేసేవారని, ప్రస్తుతం స్థానిక చెరువులు, కాలువలోనే నిమజ్జనం చేస్తున్నందున పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే ఏడాది మండలంలో తీర్మానం చేసి పీఓపీ విగ్రహాలపై నిషేధం విధించాలని కోరారు. వినాయక ఉత్సవ నిర్వాహకులు కూడా మట్టి గణపతుల వైపు మళ్లాలని, తద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు నివసించే ప్రాంతాన్ని కాలుష్యం నుంచి రక్షించవచ్చన్నారు. అలాగే డిజేలకు అనుమతులు ఇవ్వకపోవడంపై హర్షం వ్యక్తం చేశారు. నవరాత్రులు పూర్తి చేసుకున్న వినాయక విగ్రహాల తరలింపు, నిమజ్జనం సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పోలీస్ వారు కఠిన చర్యలు తీసుకుని భక్తులు నీటిలో దిగకుండా జాగ్రత్తలు చేపట్టాలని, నిమజ్జన ప్రాంతాలలో మరిన్ని క్రేన్లు ఏర్పాటు చేయాలని శ్రీకాంత్ పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల అభ్యసనా స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి

### డీఈఓ రమేష్‌కుమార్

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర,సెప్టెంబర్ 15: విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలే పాఠశాలల్లో విద్యా ప్రమాణాలకు కొలమానమని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్ అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.మంగళవారం కల్వకుర్తి మండలం పరిధిలోని వేపూర్, బెక్కెర, తోటపల్లి గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను డీఈఓ తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.స్పాట్ అసెస్‌మెంట్:ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను డీఈఓ స్వయంగా పరీక్షించారు. విద్యార్థులతో మమేకమై గణితం, ఇతర సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలను అడిగి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా వారి వాస్తవ సామర్థ్యాలను అంచనా వేసి, వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.తదనంతరం తోటపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గణితాన్ని స్వయంగా బోధించి, వారి సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన తరగతికి అనుగుణంగా నిర్దేశించిన



విద్యా సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠ్యాంశాలను కేవలం కంఠస్థం చేయకుండా అర్థం చేసుకుని ఆచరణలో పెట్టేలా బోధన సాగాలని సూచించారు. చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, సొంత మాటల్లో వివరించడం వంటి ప్రాథమిక సామర్థ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలని, నిరంతరం అంచనా వేస్తూ పురోగతిని గుర్తించాలని తెలిపారు.

## ప్రభుత్వ నాలా భూమిని కబ్జా చేసి నకిలీ లే అవుట్ ఇద్దరు అరెస్ట్

### నిందితుల వద్ద నుంచి సంబంధిత భూమి, రిజిస్ట్రేషన్ పత్రాల నకలు కాపీలు స్వాధీనం

### ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషాలి



ఆదిలాబాద్ జిల్లా ( విజన్ ఆంధ్ర బ్యూరో)ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడ సమీపంలో ప్రభుత్వానికి చెందిన నాలా భూమిని కబ్జా చేసి లి"నకిలీ లే అవుట్"లి ఏర్పాటు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. విచారణలో నిందితులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్కడ బౌండరీలు మరియు రాళ్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా మార్చినట్లు వెల్లడైంది. ఈ విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి వెళ్లడంతో నకిలీ లే అవుట్‌లో ఏర్పాటు చేసిన బౌండరీలు, రాళ్లను తొలగించారు. నిందితుల వద్ద నుంచి సంబంధిత రిజిస్ట్రేషన్, లింక్ డాక్యుమెంట్ల నకలు కాపీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు.

1. మొలుగురి విజయ్ కుమార్ (48) r/o శ్రీ రాజపోశమ్, ఖానాపూర్, ఆదిలాబాద్. 2. రావ్రని పరేష్ (48) r/o శ్రీ దిలీప్, +టూ ఎస్టేట్, చీఎ రోడ్, ఆదిలాబాద్; ప్రస్తుత నివాసం మావలభూములు కొనుగోలు విషయంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని సరైన పత్రాలను సరిచూసుకున్న తర్వాతనే కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

ఆదిలాబాద్ జిల్లా (విజన్ ఆంధ్ర బ్యూరో)నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మరో లబ్ధిదారుడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఅర్హులైన లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా,



పారదర్శకంగా అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం దోహదపడుతుందని తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో ప్రజలకు స్థానిక పాలన, ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, హౌసింగ్ డీఈ షకీర్, ఏఈ రాకేష్, తహశీల్దార్ రాజలింగు, ఎంపీడీవో కే. పుల్లారావు, సర్పంచ్ చందర్యావ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూకొన్ పల్లి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షలు - మంత్రి సీతక్క



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 15(విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 15, మంగళవారం 2026 6వ వార్డులో భూకొనపల్లి ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మంజూరైన నిధులతో ఆలయ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మండల అధ్యక్షులు రాజగౌడ్, కృష్ణారావు, సొసైటీ చైర్మన్లు గూడెం శ్రీనివాస్, ఇంద్రకరణ్ రెడ్డి, భీంరెడ్డి, సుధాకర్, తాజా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కౌన్సిలర్ గంగాధర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, కౌన్సిలర్లు అంజాద్, మజీద్, వాజీద్, జావీద్, సత్యం, చిట్టీబాబు, మహేష్, లడ్డు, కో-ఆప్షన్ మెంబర్ అలీ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుట్నాల శ్రీను, మండల అధ్యక్షులు రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు పండ్ల రాజు, సర్పంచ్ రేఖ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, అశోక్ రెడ్డి, గంప ప్రసాద్, తిరుమల స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, లక్ష్మి, సుతారి రమేష్, యాదవరెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి చూపు పరీక్ష శివరాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య




హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 ( విజన్ ఆంధ్ర)హన్మకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డాక్టర్ ఏ అప్పయ్య జాతీయ అందత్వ నివారణ మరియు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి చూపు పరీక్ష శిబిరాన్ని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) దేవన్నపేట, హసన్పర్తి లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ 9 నెలల నుంచి -5 సంవత్సరాలలోపు పిల్లలకు విటమిన్ ఏ సొల్యూషన్ గవర్నమెంట్ ద్వారా పంపిణీ అవుతుందని మరియు నైట్ బ్లైండనెస్ రాకుండా,రక్తహీనత, పోషకాహారలోప నివారణ చర్యలు, కళ్ళు మసకబారిపోయిన ప్రతి విద్యార్థిని పరిశీలించాలని మరియు ప్రతి ప్రభుత్వ స్కూల్లో ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ఆరవ తరగతి నుంచి పదవ తరగతి పిల్లలను తప్పకుండా చూడాలని, సోషల్ మీడియాకు పిల్లలు దూరంగా ఉండాలని, ఎక్కువసేపు మొబైల్ ఫోన్స్, లాప్టాప్స్ కు దూరంగా ఉండాలని, ఆకుపచ్చని ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని, కంటి చూపు మెరుగుపడేందుకు కావలసిన సూచనలు, జాగ్రత్తలను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తొ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళి , హసన్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రామ్ భార్గవ్, డి సి ఓ కే . అనిత, స్కూల్ ప్రిన్సిపల్ జ్యోస్న,ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ దివ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాధవ రెడ్డి, డీపీఎమ్ఓ దేవి సింగ్, ఓ /0 డిప్యూటీ డిఎంహెచ్వో . హసనపర్తి అప్తాలమిక్ ఆఫీసర్ ప్రతాపగిరి ప్రసాద్, పీహెచ్ సి వంగర ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ లచ్చు,హెల్త్ అసిస్టెంట్ నాగయ్య,హసన్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

# చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకుని అభివృద్ధి చేయడం అభినందనీయం - ఇన్‌చార్జి మంత్రి సీతక్క

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 15(విజన్ఆంధ్ర)చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకుని అభివృద్ధి చేయడం అభినందనీయ అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. 1971లో షబ్బీర్ అలీ విద్యనభ్యసించారని,పాఠశాల షబ్బీర్ ఆలీ జీవితంలో ఎంతో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. ఈ పాఠశాల ఒక విద్యాలయం కాదు... ఒక జీవితానికి పునాది వేసిన ప్రదేశం. ఇక్కడి నుంచే బడికి ఏదో ఒక మంచి చేయాలనే తపన ఎప్పటి నుంచో ఉందని తాను ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తనతో కలిసి చదువుకున్న మిత్రులను, ఆ పాఠశాల జ్ఞాపకాలను ఎప్పటికీ షబ్బీర్ అలీ మర్చిపోకుండా పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం ఎంతో అభినందనీయమని మంత్రి సీతక్క అన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని. వారు ఉన్నత స్థాయికి ఎదిగి, తమ పాఠశాలకు, తమ సమాజానికి తిరిగి సేవ చేయాలి” అని షబ్బీర్ అలీని ఉద్దేశించి మాట్లాడారు. కామారెడ్డి బాయ్స్ స్కూల్ అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేశారని షబ్బీర్ అలీ ని అభినందించారు. పాత భవనాన్ని తొలగించి ఆధునిక ప్రమాణాలతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నేటి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించాలన్నదే లక్ష్యమన్నారు. ఆధునిక తరగతి గదులు, డిజిటల్ విద్యా సౌకర్యాలు,



కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాలలు, విద్యార్థులకు అవసరమైన ఇతర మౌలిక వసతులతో పాఠశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. - ప్రభుత్వ నిధులతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన చోట తన వంతుగా కూడా సహకరిస్తానని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. చదువు నేర్పిన బడికి మనం రుణపడి ఉంటాం. ఆ రుణాన్ని పూర్తిగా తీర్చలేకపోయినా... మనకు చేతనైనంత మంచి చేయడం ప్రతి పూర్వ విద్యార్థి బాధ్యత” అని ఆయన అన్నారు. - జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ, తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి షబ్బీర్ అలీ చూపుతున్న శ్రద్ధ స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించడమే కాకుండా, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. - జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, కామారెడ్డి బాయ్స్ స్కూల్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. పాత భవనం స్థానంలో ఆధునిక వసతులతో కొత్త భవనం నిర్మాణం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి షబ్బీర్ అలీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి బాయ్స్ స్కూల్‌కు నూతన భవనం నిర్మించడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, ఆధునిక విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కృషిని అభినందించారు. ‘బడిని మరచిపోని బిడ్డ‘తాను చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా, అదే పాఠశాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్న షబ్బీర్ అలీపై పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు. జీవితంలో ఎంత ఎదిగినా తనకు విద్యనందించిన పాఠశాలను గుర్తుంచుకుని, భవిష్యత్ తరాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఆలోచన “చదువు ఇచ్చిన బడికి రుణం తీర్చుకోవాలనే గొప్ప మనసుకు నిదర్శనం” అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక




హైదరాబాద్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : లెర్నర్స్ అకాడమీ 24వ ఇన్వెస్టిచర్ వేడుక లాల్ బహదూర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగింది. 1,500 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కొత్త విద్యార్థి నాయకత్వ బృందానికి బ్యాడ్జ్‌లు అందజేసి నాయకత్వ ప్రమాణం చేయించారు. మార్చ్‌పాస్ట్, జెండా విన్యాసాలు, స్కేటింగ్, కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. (డా. )వి. బాలకిష్టా రెడ్డి పాల్గొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు, బాధ్యత, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా. రాజ్‌నారాయణ్ ముదిరాజ్, ఓయూ అసోసియేట్ ప్రొ. డా. మొహమ్మద్ అక్తర్ ఆలీ, లండన్ అకాడమీ కార్యదర్శి డా. షేక్ యాసర్ అమన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సయీద్ సోఫియా పాల్గొని ప్రసంగించారు. 24 ఏళ్లుగా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, నాయకత్వం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న లెర్నర్స్ అకాడమీ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లతో పాటు కొత్త పాఠశాల ద్వారా విస్తరణ కొనసాగిస్తున్నట్లు తెలిపింది.

## పూజల పేరుతో భయపెట్టి డబ్బులు వసూలు నకిలీ బాబా అరెస్టు

### పూజా సామగ్రి పేరుతో బాధితుడి నుంచి డబ్బులు వసూలు భార్యాభర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు..

### ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి




ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ (విజన్ ఆంధ్ర బ్యూరో)మావాల పోలీస్ స్టేషన్ పరిధిలో పూజలు చేస్తే కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మించి, బ్లాక్ మ్యాజిక్ తొలగించకపోతే కుటుంబ సభ్యుల్లో ఒకరు చనిపోతారని భయపెట్టి డబ్బులు వసూలు చేసిన భార్యాభర్తలను అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. నిందితుడు సలీం సయ్యద్ పూజల ద్వారా కుటుంబ సమస్యలు పరిష్కరిస్తానని బాధితుడిని నమ్మించి ఇంటి వద్ద పూజలు నిర్వహించాడు. అనంతరం బంగారం, వెండి కొనుగోలు చేయించి, మరిన్ని పూజా సామగ్రి అవసరమని చెప్పి యవత్మాల్‌కు తీసుకెళ్లాడు. అక్కడ భస్మం తదితర పూజా సామగ్రి పేరుతో రూ. 81,600 చెల్లింపజేశాడు. అనంతరం మరో రూ. 1.32 లక్షలు అవసరమని, పూజలు చేయకపోతే కుటుంబ సభ్యుడి ప్రాణానికి ప్రమాదం జరుగుతుందని భయపెట్టాడు. నిందితుల మాటలపై అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులను ఆశ్రయించగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. మూఢనమ్మకాలను ఆసరాగా చేసుకుని ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి సూచించారు. నిందితుల వివరాలు:1) సలీం సయ్యద్ ఏ సలీం బషీర్ సయ్యద్, ( 40) o/శీ బషీర్, పెద్బాగ్ గ్రామం, వద్వా తాలూకా, సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర.2) సయ్యద్ షమా, ( 46) w/శీ సలీం, పెద్బాగ్ గ్రామం, వద్వా తాలూకా, సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర. ప్రజలు మూఢనమ్మకాలను విశ్వసించవద్దని ఆదిలాబాద్ డీఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో మావలా సీఐ బి డి ప్రేమ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధికి కీలకం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు.. జడ్పీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తా

హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర)ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధిలో అత్యంత కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ప్రజాప్రతినిధుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి భారతదేశ ప్రఖ్యాత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ నిర్మాణంలో అందించిన సేవలు, ఇంజనీరింగ్ రంగానికి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు అందించడంలో ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. హనుమకొండ జిల్లా ప్రజాప్రతినిధుల కార్యాలయ పరిధిలోని జడ్పీ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కోరారు. జడ్పీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,



నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శిథిలావస్థకు చేరుకున్న భవనం స్థానంలో ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయ భవనం ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, చారిత్రక ఆర్ట్స్ కాలేజ్‌తో పాటు కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి కూడా అవసరమైన నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. వరంగల్ నగరానికి విద్యా, సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యతను మరింత పెంచే విధంగా ఆర్ట్స్ కాలేజ్, కాకతీయ యూనివర్సిటీలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇ. వి శ్రీనివాస్ రావు మరియు స్థానిక ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో జాబ్ మేళా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఎఎజ గ్రూప్ (హైదరాబాద్) మరియు ఫ్లిప్ కార్ట్ కంపెనీ (మహబూబాబాద్) లో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు తేది: 17.09.2026 న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు లిజిల్లా ఉపాధి అధికారి టి. రజితలి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. లిఎఎజ గ్రూప్, హైదరాబాద్ లోలి ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఆటోమోటివ్ షో రూమ్ హోస్ట్, లిఫ్లిప్ కార్ట్ మహబూబాబాద్‌లి కంపెనీ లో డెలివరీ బాయ్స్ గా పనిచేయుటకు అభ్యర్థులు ఎస్.ఎస్.సి, ఐ.టి.ఐ, డిప్లమా, డిగ్రీ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన పురుష అభ్యర్థులు తమ విద్యా అర్హతల సర్టిఫికెట్లు మరియు రెజ్యూమ్‌తో హాజరుకావాలని లితేది. 17.09.2026 న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకులి జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం, రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్ నందు హాజరు కావాల్సిందిగా అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## 25 వేల ఎకరాలకు సాగునీరు అందించాలి ఎమ్మెల్యే విజయుడు కి వినతిపత్రం అందజేసిన -ఉండవెల్లి మండల రైతులు



అలంపూర్ సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర బ్యూరో) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలంలోని చివరి ఆయకట్టు భూముల కు సాగునీరు అందించేందుకు మారమునుగాల లేదా ప్రాగటూరు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి 32ఏ కాలువకు అనుసంధానం చేయాలని రైతులు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి వినత పత్రాన్ని అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లిఫ్ట్ పథకానికి మంజూరు చేయించాలని ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ని కోరారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా సమస్య పరిష్కారం అయ్యేటట్లు చేస్తాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉండవెల్లి మండల రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రభుత్వం కొత్తగా చేయూత పెన్షన్లను ఇచ్చేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను తీసుకుంటున్నందున వాటిని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యటించి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పెన్షన్లు, ఎస్ఐఆర్, తదితర అంశాలపై అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. పెన్షన్లకు దరఖాస్తు చేసుకునే భవిత కేంద్రాల్లోని వికలాంగులైన చిన్న పిల్లలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర వర్గాల వారు కూడా పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవడంతో అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఆయా మండలాల వారీగా దరఖాస్తుదారుల వివరాలను నోటీసు బోర్డులో ప్రకటించాలన్నారు. వీటిపై ఎవరి నుండైనా ఏమైనా అభ్యంతరాలు



వస్తే మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి నివేదించాలన్నారు. అర్హులైన వారందరికీ సదరం సర్టిఫికెట్స్ నిబంధనల ప్రకారం మంజూరు చేయాలన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసుల జారీ ఇంకొంత చేయాల్సి ఉన్నందున బిఎల్ఓ లు నిబద్ధతతో పని చేయాలన్నారు. సంబంధిత సిబ్బంది హియరింగ్ కు రాని ఓటర్ల ఇంటికి స్వయంగా వెళ్లి అవసరమైన డాక్యుమెంట్స్ సేకరించాలని ఆదేశించారు. ఏ, బి, సి కేటగిరీల వారీగా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డులలో అవసరమైన పత్రాలను సేకరించి యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఏఈఆర్ఓలు, అదనపు ఏఈఆర్వోలు నిరంతరం క్షేత్రస్థాయిలో సంబంధిత సూపర్వైజర్లు, బిఎల్ఓ ల పనితీరుపై పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీలలో చేసిన పనుల బిల్లులను పరిశీలించి జిల్లా పంచాయతీ కార్యాలయంకు వివరాలను పంపించాలన్నారు. జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున పంట పొలాల్లో నీటి కుంటలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, బోర్ వెల్స్ రీచార్జెస్ పనులను చేపట్టాలన్నారు. వివిధ టాయిలెట్స్ నిర్మాణాలకు కూడా శాంక్షన్ చేయించుకొని పనులు చేపట్టాల్సి ఉండగా కొంతమంది అధికారులు నిర్లిప్తంగా ఉండడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 17న ప్రజా పాలన దినోత్సవంను అన్ని కార్యాలయాల్లో నిర్వహించాలని, వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. సాదా బైనమా, భూభారతి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, రీసర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడిని పూజిస్తే సకల విఘ్నాలుతొలగుతాయి

## కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ



నారాయణపేట, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) శ్రీ వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకల విఘ్నాలు తొలగి, ప్రజలకు శుభం కలుగుతుందని మూడో వార్డ్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ అన్నారు. నారాయణపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి పుష్పాలు, పత్రాలతో పూజలు చేసి వారు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని వారు కోరారు . ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా క్యాంపు కార్యాలయంలో వినాయకుని ప్రతిష్టించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వినాయకుని ఉత్సవాలలో అందరూ శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి చెన్నారెడ్డి ప్రతాపరెడ్డి పి చంద్రశేఖర్ రెడ్డి కన్నా జగదీష్ పళ్ళ వెంకట్ రాములు రామ్ రెడ్డి గట్టు రఘు అట్టు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

## నారాయణపేట సీఐ శివశంకర్



నారాయణపేట , సెప్టెంబర్ 15 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను నారాయణపేట సీఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మండపాల వద్ద నిర్వహిస్తున్న పాయింట్ బుక్స్‌ను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద 24 గంటలూ కనీసం ఇద్దరు నిర్వాహకులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లు, షార్ట్ సర్క్యూట్ తదితర ప్రమాదాలకు అవకాశం లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలీసులు మండపాల వద్ద పాయింట్ బుక్స్ తనిఖీకి వచ్చినప్పుడు నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని, విగ్రహాలు, మండపాల వద్ద చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం వేళ గణేష్ విగ్రహాలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమశిక్షణతో ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నిర్వహించే కార్యక్రమాల్లో మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు. గణేష్ విగ్రహాల శోభాయాత్రలు, ఉత్సవాల సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, ఎవరూ డీజేలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. అలాగే రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ బాక్సులను తప్పనిసరిగా నిలిపివేయాలని, పరిసర కాలనీల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శబ్ద నియంత్రణ నిబంధనలు పాటించాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ సంతోషంగా, భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ కోరారు. ఈ తనిఖీల్లో గణేష్ మండపాల నిర్వాహకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లాను కరువు జిల్లా గా ప్రకటించాలి



ఉట్కూర్, సెప్టెంబర్ 15 ( విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం నారాయణ పేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకో వాలి అని సామాజిక కార్య కర్త హెచ్. నర్సింహా బిజ్వార్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సరియైన సమ యంలో కురవక రైతులు పత్తి,ఆముదం ,కంది విత్తనాలు ఒకటికి రెండుసార్లు నాటరని తెలిపారు. మొలిచిన మొలకలు వర్షం కురవకపో వడం వలన మొక్కలు ఎండిపోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎకరాకు 10 క్వింటాలు పత్తి వచ్చేది ఈ సంవత్సరం ఒకటి,రెండు క్వింటాలు మాత్రమే వచ్చే పరిస్థితి ఉంది అని రైతులు అంటున్నారని తెలిపారు. వర్షాలు లేక పత్తి,ఆముదం పంటలు మొగ్గ, పూత, కాయ దశలోనే ఎండిపోతు న్నాయి అన్నారు. బోరు బావులలో నీళ్ళు బంద్ కావడం వలన వరి పొలా లు కూడా ఎండిపోతున్నా యి అని ఆందోళన వ్యక్తం చేశారు. విత్తనాలకు, రసాయన ఎరువులకు, పిచికారిమందులకు,కూలీలకు కలిపి ఎకరాకు 35వేల వరకు పెట్టుబడి అయితే ఆ పంటలు అమ్మితే 15వేలు కూడా వచ్చే అవకాశం లేదు అని అన్నారు. ఈ పరిస్థితి నుండి రైతులు గట్టేకలంటే ప్రభుత్వం ఎకరా కు 20 వేల పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఎల్ నినో లాంటి విపత్తుల నుండి రైతులను కాపాడు కోవడం కోసం పంట బీమా సౌకర్యం కల్పించాలని ,అదే విధంగా గతంలో రెండు లక్షల రుణమాఫీ కానీ రైతు లకు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా సరియైన సమయనికి ఇచ్చి రైతుల ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న నర్సింహా, రామాంజనేయులు, తాయప్ప, మ్యాకలి ఆంజనేయులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం..తల్లి బిడ్డ క్షేమం

## ఆపద సమయంలో 108 సిబ్బంది సేవలు మరువలేనివి. 108 జిల్లా మేనేజర్ ఉదయ్ కుమార్.



ఊట్కూర్, సెప్టెంబర్ 15 ( విజన్ ఆంధ్ర)108 అంబులెన్స్‌లో ఓ మహిళ ఆడ శిశువుకు జన్మించిన ఘటన శుక్రవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ చోటుచేసుకుంది. నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శిరీషతన రెండవ కాన్పు 'పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబసభ్యులు. అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో 108 అంబులెన్స్ సిబ్బందికి ఫోన్ చేశారు. దీంతో తక్షణమే సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని, గర్భిణీ స్త్రీని ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో, మార్గమధ్యలో మల్లేపల్లి గ్రామ స్టేజ్ దగ్గర టెక్నీషియన్ సుభాష్ చంద్రబోస్ ఈ ఆర్ సి పిడాక్టర్ జగదీష్ సూచనలతో అంబులెన్స్ లోనే ప్రసవం చేసినారు, గర్భిణీ స్త్రీ కి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం నవజాత శిశువుకు తగు పరిచర్యలు చేస్తూ , ఆక్సిజన్ అందిస్తూ తర్వాత వారిని దగ్గర్లో ఉన్న మక్తల్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి తరలించామని 108 అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. అక్కడ వైద్యులు పరిశీలించిన తర్వాత తల్లి బిడ్డ క్షేమమని తెలిపారు. అత్యవసర సమయంలో ఆపద్బాంధవులు చాకచాక్యంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించి. తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడిన108 అంబులెన్స్ సిబ్బంది, పైలెట్ మహేష్ టెక్నీషియన్ సుభాష్ చంద్రబోస్ లను బాధిత కుటుంబసభ్యులు, ఆస్పత్రి వైద్యులు అభినందించారు.

# సఖి సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద ఉన్న సఖి (వన్ స్టాప్) సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్‌లోని షెల్టర్ గది, కౌన్సిలింగ్ గది, మీటింగ్ హాల్‌తో పాటు పై అంతస్తులో నిర్వహిస్తున్న షీ టీం విభాగాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి (డీ డబ్ల్యు ఓ) రాజేందర్ గౌడ్‌తో కలిసి సఖి సెంటర్ సిబ్బందితో మాట్లాడి కేంద్రం నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లోని హాజరు రిజిస్టర్, వివిధ రికార్డులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు సఖి సెంటర్ ద్వారా ఎంతమంది బాధితులకు సేవలు అందించారనే వివరాలతో పాటు, గత నెల రోజులుగా ఎంతమంది బాధితులు సెంటర్‌ను ఆశ్రయించారనే సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌కు ఎక్కువగా ఎలాంటి కేసులు వస్తున్నాయని, బాల్య వివాహాలకు సంబంధించిన కేసులు ఎన్ని నమోదయ్యాయని కలెక్టర్ ప్రశ్నించగా, వివాహాల సీజన్‌లో బాల్య వివాహాలకు సంబంధించిన కేసులు ఎక్కువగా వస్తుంటాయని సెంటర్ బాధ్యురాలు క్రాంతిరేఖ వివరించారు. సఖి సెంటర్‌లో నమోదైన గృహ హింస, లైంగిక దాడులు, వరకట్న వేధింపులు, పోక్సో, అదృశ్యం, అపహరణ, మోసం, ప్రేమ వివాహాలు, ఆశ్రయం కల్పించిన కేసులు, కౌన్సిలింగ్, వైద్య సేవలు, ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బాధితులకు సఖి సెంటర్‌లోనే భోజనం అందించేలా కిచెన్ గదిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే సెంటర్ పై అంతస్తులో నిర్వహిస్తున్న షీ టీం విభాగాన్ని ఇతర అనువైన ప్రదేశానికి తరలించే అంశంపై డీ డబ్ల్యు ఓ తో చర్చించారు. కోస్గి ప్రాంతం నుంచి వచ్చే బాధితులకు నారాయణపేట కంటే మహబూబ్‌నగర్‌కు చేరుకోవడం సులభంగా ఉంటుందని పేర్కొన్న కలెక్టర్, మహబూబ్‌నగర్ సఖి సెంటర్ నిర్వాహకులతో మాట్లాడి కోస్గి ప్రాంతానికి చెందిన బాధితులకు అక్కడే అవసరమైన ఆశ్రయం, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డీ డబ్ల్యు ఓ కు సూచించారు. అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి డబ్ల్యు సి)కి సంబంధించిన కేసుల సంఖ్య, గత రెండు నెలల్లో నమోదైన కేసుల పూర్తి వివరాలను తనకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సఖి సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాధితులకు అవసరమైన సేవలు సత్వరమే అందేలా సఖి సెంటర్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.

# బాల్య వివాహాల నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## ...జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15,(విజన్ ఆంధ్ర)జిల్లాలో బాల్యవివాహాల నివారణకు, లైంగిక నేరాల నుండి బాలలను రక్షించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పోలీస్, రెవెన్యూ, శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ వాత్సల్య కార్యక్రమం క్రింద బాల్య వివాహాల నిషేధిత చట్టం, పోక్సో చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బాల్య వివాహాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, బాల్య వివాహాల వలన భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలపై తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. కిశోర బాలికల సాధికారతను సమర్థవంతంగా పర్యవేక్షించాలని, పాఠశాలలు, కళాశాలలో బాల్యవివాహాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లైంగిక నేరాల నుండి బాలల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లైంగిక వేధింపులు లైంగిక దాడి, అశ్లీల చిత్రాల కోసం పిల్లలను ఉపయోగించే వారిని గుర్తించి పోక్సో చట్టం క్రింద కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేయాలని, సర్పంచ్ లు, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేయాలని తెలిపారు. అనంతరం మన అంగన్వాడి – మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా పోషణ మాసం పై అధికారులతో సమీక్షించారు. ఈ నెల 9వ తేదీ నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, 3 సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలు అందరూ అంగన్వాడీ లలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుబంధ పోషకాహారాలైన పప్పు, ఆకుకూరలు, చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా పోషణ మాసం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా విద్యాధికారి సచ్చిదానంద చారి, డి సి పి ఓ మహేష్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి రాందాస్, సి డి పి ఓ లు, సఖి – బాలల రక్షణ సిబ్బంది, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 20న నారాయణపేట జిల్లా స్థాయి కబడ్డీ జట్ల ఎంపిక

నారాయణపేట, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యలో ఈనెల 20న జిల్లా స్థాయి జూనియర్ బాలురు, సబ్ జూనియర్ బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి నాగేశ్వర్ రెడ్డి చెన్నారం వెంకటప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు ఈనెల 20న ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు మినీ స్టేడియం నారాయణపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారుల బరువు గరిష్టంగా జూనియర్ బాలురు 75 కేజీలు ఉండాలని 5.11.2006 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. సబ్ జూనియర్ బాలికల గరిష్ట బరువు 55 కిలోలు ఉండాలని 13. 12. 2010 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు ఎస్ఎస్సి మెమో తీసుకురావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 26నుండి 29వరకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వేములవాడ రాజన్న సిరిసిల్లలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 949148 9754 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

# PM శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,

## నిధులను నిబంధనల ప్రకారం సద్వినియోగం చేయాలి, ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) : సెప్టెంబర్ 15 ౹ావీ శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,నిధులను నిబంధనల ప్రకారం సద్వినియోగం చేయాలి, ఆర్జేడీ ఎం. సోమిరెడ్డిౕావీ శ్రీ పాఠశాలల అభివృద్ధిపై ఆర్జేడీ సోమిరెడ్డి సమీక్ష తాడూర్ మండల పరిధిలోని మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం రాష్ట్ర ప్రాంతీయ విద్యా సంచాలకులు (=జేణ) ఎం. సోమిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో౹ావీ శ్రీ పథకం కింద కేటాయించిన నిధుల వినియోగం, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పరిశీలించి, వివిధ అంశాలపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, బడి తోట, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, కాంపౌండ్ వాల్, జఔౌచీ విద్యార్థుల కోసం నిర్మించిన ర్యాంపులు తదితర సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహించిన హిందీ దివస్ సందర్భంగా విద్యార్థుల రాస్తున్న ప్రశ్నావళిని కూడా పరిశీలించిన ఆర్జేడీ, విద్యార్థులు రూపొందించిన శబ్దావళి, చిత్రలేఖనాలను పరిశీలించి విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. మేడిపూర్ పాఠశాల సందర్శన అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్‌తో కలిసి జిల్లాలోని౹ావీ శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడిపూర్ పాఠశాలలో పరిశీలించిన అంశాల నేపథ్యంలో జిల్లాలోని౹ావీ శ్రీ పాఠశాలల్లో నిధుల వినియోగం, పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ.... ౹ావీ శ్రీ పాఠశాలలను ఆదర్శవంతమైన విద్యా సంస్థలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అందిస్తున్న నిధులను నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని ఆయన సూచించారు. నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంతో పాటు బడి తోటలు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, క్రీడా సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. జఔౌచీ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ, ప్రతి విద్యార్థికి సమానమైన విద్యా అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు, విద్యా సామర్థ్యాలను పెంపొందించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. ౹ావీ శ్రీ పాఠశాలల లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, నూరుద్దీన్ ,౹ావీ శ్రీ పాఠశాలలను ప ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ కోడ్‌వర్స్‌లో కేఎల్‌హెచ్ విద్యార్థులకు ప్రథమ బహుమతి

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర): జాతీయ స్థాయి 24 గంటల మెగా హ్యాకథాన్ 'గ్లోబల్ కోడ్‌వర్స్ 2026'లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ విభాగంలో కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్‌కు చెందిన 'హ్యాక్‌హెర్స్' బృందం ప్రథమ బహుమతి సాధించి రూ.15 వేల నగదు పురస్కారం అందుకున్నట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజినీర్ కోనేరు లక్ష్మణ్ హవీష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణ తోకలసి ఆయన మాట్లాడుతూ బీటెక్ సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు యెద్ల అక్షయ, తిరునగరి వర్ష రూపొందించిన తెలుగు వాయిస్ సదుపాయంతో కూడిన ఏఐ ఆధారిత పంట ఆరోగ్య, ప్రమాద సూచన వేదిక 'కృషి–నేత్ర'కు ఈ అవార్డు లభించిందని తెలిపారు. వేదిక రైతులకు పంట ప్రమాదాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు సూచిస్తుందని తెలిపారు.

## గాంధారి మండల వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్. కు ఫిర్యాదు

- రైతు అంటే అధికారులకు అంత చులకన నా?
-రైతులను అవమానపరిస్తే ఉపేక్షించేది లేదు
-పైడి విటల్ రెడ్డి
- రాష్ట్రస్థాయిలో ఫిర్యాదు చేస్తాం
- రైతునాయకులు



కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా గాంధారి మండల వ్యవసాయ అధికారి రాజలింగం రైతు ను ఫోన్లో అసభ్య పదజాలంతో దూషించినందుకు రైతులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈనెల 13 తేదీ సాయంత్రం 6 గంటలకు ఈ విషయమై గాంధారి మండల వ్యవసాయ అధికారి రాజలింగంకు ఫోన్ చేయడం తో రైతును దుర్భుషలాడారని ఆయనను వెంటనే విధుల నుండి తొలగించాలని చేయాలని కోరుతూ రైతులు కలెక్టర్ కార్యాలయం చేరుకొని జెసి విక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం తెలంగాణ తల్లి విగ్రహం ముందు రైతులు నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. రైతులకు సలహాలు సూచనలు అందించే వ్యవసాయ శాఖ అధికారులు దుర్భుషలాడడం సిగ్గుచేటని అన్నారు. రైతు యూరియా యాప్ కోసం వ్యవసాయ అధికారిని సంప్రదించగా ఆదివారం ఎందుకు ఫోన్ చేశావు అని కట్ చేశారు. అనంతరం ఐదు నిమిషాల తర్వాత సదరు వ్యవసాయ అధికారి రైతుకు ఫోన్ చేసి గాంధారి మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన రైతు రవిని తీవ్ర పరుష పదజాలంతో దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. అవమాన కరమైన పదజాలంతో దూషిస్తూ ని సంగతి చూస్తా రేపు కార్యాలయానికి రా నీ అంత చూస్తా అని బెదిరించారని అన్నారు. ఫోన్ రికార్డింగ్ తో పూర్తి స్థాయిలో జెసికి అందజేశారు. గత మూడు రోజులుగా రైతుని పదజాలంతో దూషించిన వ్యవసాయ అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు కలెక్టరేట్ కు తరలివచ్చారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి మండల వ్యవసాయ అధికారి రాజలింగం విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాంగం స్పందించకపోతే రాష్ట్రస్థాయిలో ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పైడి విటల్ రెడ్డీ , కార్యదర్శిశంకర్, భైరవరెడ్డి, చిన్న అంజన్న,, మాధవ రావు, రవి, నాగయ్య వసంతరావు సాయిలు,, లక్ష్మణ్, మైసయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 19న లెగో స్టోర్‌ను ప్రారంభించనున్న రానా దగ్గుబాటి



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో సెప్టెంబర్ 19న ప్రారంభం కానున్న సరికొత్త లెగో స్టోర్ ప్రారంభోత్సవానికి ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి ప్రత్యేక అతిథిగా హాజరు కానున్నారని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాంపిల్ సంస్థల నాయకత్వ బృందాలతో కలిసి రానా నూతన స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. సినీ తారల సందడి, కెమెరాల మెరుపులతో పాటు లెగో అభిమానులకు ఈ వేడుక బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసేలా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలి

-నాణ్యతలో రాజీ వద్దు
-కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్-15(విజన్ ఆంధ్ర)యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందస్తు ప్రణాళికతో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేశారు.రెండు నెలల్లో తరగతి గదులు అందుబాటులోకి..సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను రెండు నెలల్లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియఅనంతరం సుల్తానాబాద్ 5వ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ, పీజీ కళాశాలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం విచారణను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సాధ్యమైనంత త్వరా పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో పూర్తి ఖచ్చితత్వం పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, తహసీల్దార్ లు యాకన్న, బషీరోద్దీన్,డిప్యూటీ ఈఈ బాబు రెడ్డి, మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-అధికారులకు అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు ఆదేశం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్-15(విజన్ ఆంధ్ర)సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ప్రోటోకాల్ ప్రకారం వేడుకలను నిర్వహించాలన్నారు. శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. వేడుకల ప్రాంగణంలో వేదిక, డయాస్, సీటింగ్, బ్యారికేడింగ్, విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, ఆహ్వానితులకు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.వేడుకల సందర్భంగా వైద్య బృందాలను అందుబాటులో ఉంచడంతో పాటు అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆహ్వాన పత్రాలను సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులకు సకాలంలో అందించాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలకు సంబంధించిన సమాచారాన్ని శాఖల వారీగా సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ముఖ్య అతిథి ప్రసంగానికి అవసరమైన వివరాలను సకాలంలో అందించాలన్నారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బందోబస్తు ఏర్పాట్లను పోలీసుశాఖ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఆశయాల వెంట నేడు అదే ఆశయాలపై విమర్శలా?

పుట్ట మధుపై కాంగ్రెస్ ధ్వజం



కాటారం డివిజన్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర): స్వర్గీయ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు, వారి తనయులు ఐ టి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టి పి సి సి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబులపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేస్తున్న అసత్య ఆరోపణలు, చౌకబారు ప్రచారాలను వెంటనే మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శ్రీపాదరావు ఆశయాలకు అనుగుణంగా మంథని నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉపాధి, రవాణా తదితర రంగాల్లో అభివృద్ధికి పునాదులు వేశారని, అదే బాటలో శ్రీధర్‌బాబు సమగ్ర గ్రామీణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. 2022లో బీఆర్ఎస్ హయాంలో వరదలకు దెబ్బతిన్న శివశంకర్ ప్రాజెక్టు, ఓడిపిలవంచ ఊర చెరువు, గూడూరు ఊర చెరువు పనులను అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న జక్కు శ్రీహర్షిణి, అప్పటి పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు పూర్తి చేయలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీధర్‌బాబు గతంలో నిధులు మంజూరు చేయించి 80 శాతం పనులు పూర్తి చేయించారని పేర్కొన్నారు.కేవలం రాజకీయ దురుద్దేశంతోనే శ్రీధర్‌బాబుపై విమర్శలు చేస్తున్నారని, ప్రాజెక్టుల పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పుట్ట మధు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు ఆశయాలతో ఎదిగిన పుట్ట మధు నేడు వారినే విమర్శించడం నీతిమాలిన చర్య అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, కార్యదర్శి అంగజాల అశోక్, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్‌రెడ్డి, చిదనపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్‌రెడ్డి, ఏఎంసీ పిలమారీ రమేష్, కదారి విక్రమ్, కొట్టే శ్రీహరి, ఆత్మకూరి కుమార్ యాదవ్, గోనె మహేష్, గజ్జెల శేఖర్, కిషోర్, మారపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వీధుల్లో 'మూషక ఆన్ వీల్స్'




హైదరాబాద్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : వినాయక చవితి సందర్భంగా మూషక ఆన్ వీల్స్ : బప్పాస్ డెలివరీ పార్ట్‌నర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ర్యాపిడోకు చెందిన ఫుడ్ డెలివరీ యాప్ 'ఓన్లీ' సంస్థ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ భారీ మూషక విగ్రహంతో కూడిన బ్రాండెడ్ వ్యాన్ సెప్టెంబర్ 14 నుంచి 25 వరకు హైదరాబాద్‌లోని ప్రధాన గణేష్ పందిళ్లు, కాలనీలు, రద్దీ ప్రాంతాల్లో తిరగనుందని తెలిపారు. బాలాపూర్, ఓల్డ్ సిటీ, నాగోల్, సికింద్రాబాద్, హైటెక్ సిటీ, మాదాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు వాహనం సందడి చేయనుందని పేర్కొన్నారు. వినాయకుడి నమ్మకమైన సహచరుడైన మూషకుడిని ఆధునిక డెలివరీ భాగస్వామిగా పరిచయం చేస్తూ పండుగ ఉత్సాహంలో భాగం అమవుతున్నామని తెలిపారు.

## సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్

ఘనంగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర):ఈ నెల 17న ఇచ్చోడ మండల కేంద్రంలోని కుంట గంగారెడ్డి గార్డెన్‌లో నిర్వహించనున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ సర్పంచుల ఏఐసీసీ ఆర్జిపిఆర్ఎస్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజాప్రతినిధులకు అవసరమైన దిశానిర్దేశం అందించేందుకు ఈ శిక్షణ కీలకమన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఘనంగా మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలుప్రెస్ మీట్ అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులకు శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల రాజకీయ, సామాజిక సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, గ్రామస్థాయి నుంచి మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ కిజార్ పాషా, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు అన్నపూర్ణ, మంచికంటి ఆశమ్మ, ఓబీసీ అధ్యక్షుడు అంబంటి అశోక్, డీసీసీ ఆఫీస్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్, ప్రధాన కార్యదర్శి గౌలి సంజయ్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ నాగేష్, జనరల్ సెక్రటరీలు మందాకిని, షబానా, ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ పరమేశ్వర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో ఘనంగా 59వ ఇంజనీర్స్ డే సంబురాలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర)డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ( ఈ ఈ ఈ ) విభాగం, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) వారు మరియు ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా)- ఐ ఈ (×), వరంగల్ లోకల్ సెంటర్ సంయుక్తంగా "59వ ఇంజనీర్స్ డే" సందర్భంగా,కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో "సుస్థిర మరియు సాంకేతికంగా సార్వభౌమ భారతదేశం కోసం ఇంజనీరింగ్ నైపుణ్యం" అనే అంశంపై ఒక సాంకేతిక ప్రసంగాన్ని నిర్వహించాము అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంను గొప్ప భారతీయ ఇంజనీర్, భారతరత్న పురస్కార గ్రహీత అయిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని కండక్ట్ చేశామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఐటి వరంగల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం (రిటైర్డ్) ప్రొఫెసర్ మహేశ్వరపు సైదులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుక ను లాంచనంగా ప్రారంభించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంలో మాతృభాషలో మీడియా ప్రసారం కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. రూపకల్పన మరియు ప్రణాళికలో పాఠ్యపుస్తక జ్ఞానం, ఆచరణాత్మక జ్ఞానం రెండూ ముఖ్యమైనవి. ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తలు వారి వినూత్న ఆలోచనలు మరియు జ్ఞానాన్ని పంచుకోవడానికి వారి జన్మదినోత్సవాలను జరుపుకోవాలి. యువ ఇంజనీర్లు జ్ఞానం, నైపుణ్యం, అవగాహన మరియు అభిరుచి, లక్ష్యం, ప్రొఫెషన్ మరియు వృత్తిని కొనసాగించడానికి సరైన వైఖరిని కలిగి ఉండాలని అతను నొక్కి ఒక్కానిస్తు ముగించారు. ఈ సందర్భంగా సెమినార్‌కు గౌరవ అతిథిగా విచ్చేసిన ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ ఎల్. ఆంజనేయులు ( ఎఫ్ ఐ ఈ , చైర్మన్, ఐ ఈ(×), డబ్ల్యూ ఎల్ సి ) మాట్లాడుతూ, "విజ్ఞానశాస్త్రం (సైన్స్ ) అనేది విషయాలను తెలుసుకోవడం గురించి అయితే, ఇంజనీరింగ్ అనేది వాటిని ఆచరణలో పెట్టడం గురించి" అని పేర్కొన్నారు. నిజమైన ఇంజనీరింగ్ విద్య కలలను సాకారం చేస్తుంది. ఒక ఇంజనీర్ సమాజాన్ని సుస్థిరమైన వాతావరణం వైపు మళ్లించగలరు మరియు సమాజం ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగలరు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి నుండి స్ఫూర్తిని పొంది, క్షేత్రస్థాయిలో అవినీతిని నిర్మూలించండి ముగించారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ (×) డబ్ల్యూ ఎల్ సి గౌరవ కార్యదర్శి డాక్టర్ పి. మురళీధర్ ( ఎఫ్ ఐ ఈ ), సంయుక్త గౌరవ కార్యదర్శి డాక్టర్ ఆర్. శంకరయ్య, డీన్, అకడమిక్ అఫైర్స్, ప్రొ. సూర నరసింహ రెడ్డి, ఈ ఈ ఈ విభాగాదిపతి, డాక్టర్ ఎం. నరసింహారావు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ & పీఆర్వో డా. డి.ప్రభాకరా చారి, సీనియర్ ప్రొఫెసర్ లు వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాల హెడ్స్, అధ్యాపకులు డాక్టర్ బి. విజయ్ కుమార్, డాక్టర్ జి. సునీల్ కుమార్, సిబ్బంది 200 మంది విద్యార్థులు, పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**నిమజ్జన శోభాయాత్రలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**
**డీజే లకు అనుమతి లేవు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి**
**చెరువుల వద్ద ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలి**
**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర)గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ పోలీసు అధికారులనుఆదేశించారు. మంగళవారంజిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గణేష్ నిమజ్జన శోభయాత్రల సందర్భంగా పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,509 గణేష్ విగ్రహాలు ఉండగా, అధిక సంఖ్యలో నిమజ్జనాలు 3, 5, 7, 9, 11 తేదీలలో జరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదని ముందస్తు డీజేల ఓనర్లను బైండోవర్ చేయాలని, ఇతర జిల్లాలు, కర్ణాటక నుండి రాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలనిసూచించారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రౌడీ షీటర్స్, కమ్యూనల్ షీటర్స్, సస్పెక్ట్స్ షీటర్స్ పై నిఘా ఉంచాలన్నారు. కొండారెడ్డిపల్లి చెరువు, కృష్ణా నది, జూరాల డ్యాం, మక్తల్ ట్యాంక్ బండ్, కోయిల్ సాగర్ తదితర నిమజ్జన ప్రాంతాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు.చెరువుల వద్ద క్రేన్లు, లైటింగ్, లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, టార్చ్ లైట్లు అందుబాటులో ఉంచాలని, శోభాయాత్ర రూట్లలో సీసీ కెమెరాలు, వీడియో గ్రఫీ, ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.చిన్నపిల్లలు, వృద్ధులు నీటి ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో పై పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ ఉల్ హక్, డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య, సీఐలు శివశంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్సైలు భాగ్యలక్ష్మీ రెడ్డి, వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, నరేష్, రాజు, రమేష్, అశోక్ బాబు, మహేశ్వరి, రామ్ లాల్, విజయ్ కుమార్, చంద్రశేఖర్, పురుషోత్తం, శివశంకర్, శ్వేత, శిరీష, శివయ్య, శ్రీనివాసులు, పవన్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలు



చిట్యాల సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర);చిట్యాల మున్సిపాలిటీ 10వ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో 30వ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు డప్పు వాయిద్యాల నడుమ మహిళలు, యువజన సంఘం సభ్యులు ఊరేగింపుగా విగ్రహాన్ని మండపానికి తీసుకువచ్చి, దాతలు, కాలనీవాసులను వాయిద్యాలతో ఆహ్వానించి వేద మంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులు చింతపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఏటా వార్డు ప్రజల సహకారంతో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని, సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నిమ్మనగోటి శ్రీనివాస్, సిలివేరు పరమేశ, ఆవుల మహేష్, ఐలాపురం నరేష్, సిలివేరు వెంకన్న, మది మధు, గూడా అఖిల్, బొడ్డుపలి శ్రీను, బొడ్డుపలి ఉపేందర్, సిలివేరు రిశ్వంత్, విగ్రహదాత ఎలిమినేటి మణికంఠ, మిడిదొడ్డి సాయి, బొడ్డుపల్లి వరప్రసాద్, గూడా సాయి కిరణ్, శ్రీశాంత్, పండు, రామ్, శ్రీకాంత్, ఉస్మాన్, శివ పాల్గొన్నారు.

## ఘనంగా 'వినాయక చవితి'



అల్వాల్, సెప్టెంబర్ 15,(విజన్ ఆంధ్ర):అల్వాల్ సర్కిల్ పరిధిలోని కానాజిగూడలో వినాయక చవితి పర్వదిన వేడుకను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారుఈ శుభ సందర్భంగా సోమవారం నుండి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి.మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపకులు, కార్య నిర్వాహకులు సత్యనారా యణ శాస్త్రి ఆధ్వర్యంలోస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో అర్చన, నైవేద్యం తదితర కార్యక్రమాలు నిర్వహిం చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వర్ధన్నపేట జోనల్ స్థాయి క్రీడ ఎంపికల నిర్వహణ



వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2(విజన్ ఆంధ్ర);వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలంలో ఈ నెల 18, 19 తేదీలలో వర్ధన్నపేట జోనల్ స్థాయి లో వివిధ క్రీడల్లో ఎంపికలు పర్వతగిరి మండలం కొంకపాక ఉన్నత పాఠశాలలో నిర్వహించబడును అని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ ఐ ( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) వర్ధన్నపేట జోనల్ సెక్రటరీ ఎండి మహబూబ్ పాషా గారు మాట్లాడుతూ కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో 14 సంవత్సరాలు మరియు 17 సంవత్సరాల బాల,బాలికలు క్రీడ ఎంపికల్లో పాల్గొనవచ్చు అని తెలిపారు. దీనిలో మొదటి రోజు బాలికలు రెండవ రోజు బాలురకు పోటీలు నిర్వహించబడును అని తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పాఠశాల నుండి బోనోఫైడ్ సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు జిరాక్సులు సమర్పించవలెను తెలిపారు. ఒక్కో విభాగం నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొనవలెనని తెలిపారు. ఈ పోటీలలో వర్ధన్నపేట పర్వతగిరి రాయపర్తి మండలాలకు చెందిన గవర్నమెంట్ మరియు ప్రైవేటు స్కూల్ పాఠశాలల విద్యార్థులు మాత్రమే పాల్గొనవలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ ఎం వెంకటేశ్వర్లు సెక్రటరీ జే రఘువీర్ ఎస్ జి ఎఫ్ ఐ వరంగల్ జిల్లాసెక్రటరీ పి అనిల్, ట్రెజరర్ ఎం వెంకటేశం వర్ధన్నపేట పర్వతగిరి రాయపర్తి మండలాల పీడీలు మరియు పీఈటీలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 అధికారిక నిర్వహణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ విఫలం: ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర):నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో అప్పట్లో బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. పార్టీ క్యాంపు కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, పలువురు నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.అణచివేత, బానిసత్వం, అస్తిత్వ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల్లో ఎంతో మంది అమరులయ్యారని గుర్తుచేశారు. తెలంగాణలో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు.. కేవలం ఒక వర్గం ఓట్లు, మెప్పు కోసం చరిత్రను వక్రీకరిస్తున్నాయని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. సేవా సంకల్ప్ అభియాన్ పిలుపుఈ నెల 17న ఉదయం ప్రతి బూత్ స్థాయిలో పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించాలని పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 28 ఏళ్ల సుదీర్ఘ ప్రజా సేవను దీవించేలా 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు ఆశీర్వాద దీపం వెలిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, రాష్ట్ర నాయకులు అశోక్, జిల్లా అధికార ప్రతినిధి జి.వి. రమణ, సుభాష్, శైలేందర్, రమేష్, అంకత్, షేఖవత్, వెంకటస్వామి, దేవన్న, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యంపై దృక్పథం మార్చేందుకు 'యాజ్ ఐ యామ్' ఉద్యమం



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : దివ్యాంగుల వాస్తవిక, బహుముఖ జీవితాలను సహజంగా చిత్రీకరించి, సమాజ దృక్పథంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో 'యాజ్ ఐ యామ్' జాతీయ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ది అసోసియేషన్ ఆఫ్ పీపుల్ విత్ డిసెబిలిటీ(ఏపీడీ) ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, విజువల్ స్టోరీటెల్లర్ల నుంచి అక్టోబర్ 31 వరకు ఎంట్రీలను స్వీకరిస్తారు. విజేతలను డిసెంబర్ 3న ప్రకటిస్తామని తెలిపారు. బెస్ట్ ఎంట్రీ, బెస్ట్ ఎమర్జింగ్ స్టోరీటెల్లర్, బెస్ట్ ఫొటోగ్రాఫర్ విత్ ఎ డిసెబిలిటీ విభాగాల్లో బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. జ్యూరీలో ఆర్. బాల్కి, సంతోష్ శివన్, జోసీ పాల్, స్నేహ అయ్యప్, మానసి జోషి, ఇషాన్ నాయర్, మోహిత్ అహూజా, లూయిస్ మిరాండా ఉన్నారని తెలిపారు.

# మహిళా ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**- రూ.4.78 కోట్లతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్( సఖి నివాస్ సెంటర్) ప్రారంభం**

**-మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అండగా ఉంటుంది: షబ్బీర్ అలీ**





కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 15 (విజన్ఆంధ్ర)కామారెడ్డి పట్టణంలో మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం రూ.4.78 కోట్ల వ్యయంతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను మంగళవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, రాష్ట్ర మంత్రి సీతక్క, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు సురక్షితమైన వసతి సదుపాయాలు ఎంతో అవసరమని అన్నారు. కామారెడ్డిలో రూ.4.78 కోట్లతో నిర్మించిన ఈ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ వల్ల వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.మహిళలు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉద్యోగాలు నిర్వహించే సమయంలో వసతి, భద్రత, రవాణా వంటి అంశాలు వారికి ప్రధాన సమస్యలుగా ఉంటాయని, ఆ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు."మహిళలు ఆర్థికంగా స్వావలంబులు కావాలి. ఉద్యోగాలు, విద్య, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని తమ కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. మహిళలకు భద్రతతో కూడిన వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ హాస్టల్ ఆ లక్ష్యానికి ఒక మంచి ఉదాహరణ" అని షబ్బీర్ అలీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మహిళలు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కామారెడ్డి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, క్రీడలు, మహిళా సంక్షేమం తదితర రంగాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.-మంత్రి సీతక్క మాట్లాడుతూ,మహిళల సంక్షేమం, భద్రత, ఆత్మగౌరవం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు సురక్షితమైన వసతి కల్పించడం ద్వారా వారు ఎలాంటి ఆందోళన లేకుండా తమ విధులు నిర్వహించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, విద్య, వైద్యం, ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ రంగం, వ్యాపారం, రాజకీయాలు ఇలా ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు."మహిళలు సురక్షితంగా ఉంటేనే వారు పూర్తి స్థాయిలో తమ లక్ష్యాలను సాధించగలరు. మహిళలకు భద్రత, వసతి, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఈ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ మహిళా ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది'' అని సీతక్క అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబాలు, సమాజం కూడా అభివృద్ధి చెందుతాయని ఆమె పేర్కొన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.- జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో రూ.4.78 కోట్లతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మించడం అభినందనీయమన్నారు. ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు నాణ్యమైన, సురక్షితమైన వసతి కల్పించేందుకు ఈ హాస్టల్ ఉపయోగపడుతుందని తెలిపారు.కామారెడ్డి జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. మహిళల సంక్షేమం, యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు."మహిళలు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వచ్చినప్పుడు వసతి కోసం ఇబ్బందులు పడకుండా ఈ హాస్టల్ ఎంతో దోహదపడుతుంది. మహిళా ఉద్యోగులు సురక్షితమైన వాతావరణంలో నివసిస్తూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రభుత్వం నిరంతరం సహకరిస్తుంది'' అని ఎంపీ షెట్కర్ అన్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు హాస్టల్‌లోని వసతి గదులు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. మహిళా ఉద్యోగులకు అందుబాటులో ఉండే సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల సర్పంచుల చెక్ పవర్ నిషేధం

**ఎత్తం సర్పంచ్, ఉప సర్పంచ్ సస్పెన్షన్, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): 15జిల్లాలో నిబంధనల ఉల్లంఘన, అధికార దుర్వినియోగం, ప్రభుత్వ నిధుల వినియోగంలో అవకతవకలకు సంబంధించి పలువురు ప్రజాప్రతినిధులపై జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. కొల్లాపూర్, పెంట్లవెల్లి, బిజినపల్లి మండలాల పరిధిలోని మూడు గ్రామాల సర్పంచుల చెక్ పవర్‌ను నిషేధిస్తూ, కోడేరు మండలం ఎత్తం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఉత్తర్వులు జారీ చేశారు.కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి, పెంట్లవెల్లి మండలం పెంట్లవెల్లి, బిజినపల్లి మండలం కారుకొండ గ్రామాల సర్పంచులు గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేసినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా తమకు అప్పగించిన అధికారాలను దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణకు రావడంతో ఆయా గ్రామాల సర్పంచుల చెక్ పవర్‌ను నిషేధిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తెలిపారు.కోడేరు మండలం ఎత్తం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారు సమర్పించిన వివరణలను అధికారులు పరిశీలించిన అనంతరం, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించి ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు వెల్లడించారు.గ్రామపంచాయతీలకు ప్రభుత్వం కేటాయించే నిధులను నిబంధనలకు అనుగుణంగా వినియోగించాలని జిల్లా పంచాయతీ అధికారి సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు తమకు అప్పగించిన బాధ్యతలను నిబంధనల మేరకు నిర్వర్తించాలని, ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి యత్నం బీసీ నాయకులను అడ్డుకున్న పోలీసులు.**

**బీసీల హక్కుల కోసం పోరాటం ఆపేది లేదు: బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నార్ రమేష్.**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15;(విజన్ ఆంధ్ర) బీసీ కులగణన విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్నార్ రమేష్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా చేపట్టే జనగణనలో బీసీ కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం 2025 మే 1న ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టకుండా బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు.

ఓబీసీ కుటుంబాలను సమగ్రంగా లెక్కించి, ప్రత్యేక బీసీ కాలమ్ ఏర్పాటు చేసి, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ కాలమ్ కోసం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన సమయంలో బీజేపీ మద్దతు ఇవ్వకుండా అసెంబ్లీని బహిష్కరించడం బీసీల పట్ల ఆ పార్టీ వైఖరికి నిదర్శనమన్నారు.పోలీసులు అడ్డుకున్నా బీసీల హక్కుల కోసం తమ పోరాటం ఆగదని, కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీ కులగణనను శాస్త్రీయంగా నిర్వహించే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రూప్నార్ రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లోబడే లాహు కుమార్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు సాయి కృష్ణ నాయకులు, అనద్, జయరాజ్, వెంకన్న,ముబీన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం




బీబీనగర్:15/సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర) మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఎమ్ఆర్ఓ శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధుల తో మండల సమస్యలపై చర్చించారు.అనంతరం బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్ పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడటంలో అధికారుల,సర్పంచ్ ల పాత్ర చాలా పెద్దది అని చెప్పారు.అధికారులు,సర్పంచ్ లు సమన్వయంతో పని చేసి మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చి దిద్దాలి అని చెప్పారు.మన భువనగిరి ఎమ్మెల్యే సహకారం తో బీబీనగర్ మండలాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్దాం అని చెప్పారు.ఈ సందర్భంగా మొదటిసారి మీటింగ్ కి వచ్చిన పిఏసిఎస్ చైర్మన్ ని అధికారులు, పంచాయతీ సెక్రటరీలు,సర్పంచ్ లు శాలువా తో సన్మానం చేశారు..

# వీబీజీ రామ్‌జీ పైలట్ ప్రాజెక్టు పెద్ద కాపర్తి లో తొలి గ్రామసభ



చిట్యాల సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర);చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామపంచాయతీ వద్ద వీబీజీ రామ్‌జీ పైలట్ ప్రాజెక్టు కింద మొదటి గ్రామసభ సర్పంచ్ కాటం వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జిల్లా పాండు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా 17 రకాల పనులు చేసుకునే అవకాశం ఉందని, గ్రామంలో అవసరమైన పనులపై తీర్మానాల కోసం ఈ గ్రామసభ ఏర్పాటు చేశాము.గ్రామంలో ప్లాంటేషన్, ఇంకుడు గుంతలు, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, డ్రైనేజీలు, పాఠశాల ప్రహరీ గోడలు, కొత్త భవనాలు, వంటగదులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రజల నుంచి దరఖాస్తుల సేకరణ మూడు రోజుల పాటు ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ నకరికంటి సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ మాసం బాలింతలకు అందించే ఆహారం పదార్థాలను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,వేలిమినేడు సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి,చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్,పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి,పెదకాపర్తి ఉప సర్పంచ్ ఓర్సు సైదులు పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెన, వాంకిడి, కెరమెరి మండలాల సర్పంచులతో డీసీసీ ఆధ్యక్షురాలు ఆత్రం సుగుణ ప్రత్యేక సమావేశాలు.

**గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై చర్చ..**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15:(విజన్ ఆంధ్ర) రెబ్బెన, వాంకిడి, కెరమెరి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మూడు మండలాల సర్పంచులతో ఒకేసారి కాకుండా, ఒక్కో మండలానికి చెందిన సర్పంచులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం తదితర అభివృద్ధి పనులపై సర్పంచులతో చర్చించారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, స్థానికంగా నెలకొన్న సమస్యలను సర్పంచులను అడిగి తెలుసుకున్నారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు కోసం త్వరలోనే ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి కృషి చేస్తానని ఆత్రం సుగుణక్క తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఆయా సమస్యల పరిష్కారం మరియు గ్రామాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు రాపర్తి మూరలి,డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రావ్,కాంగ్రెస్ పార్టీ రెబ్బెన మండల అధ్యక్షుడు కిషన్ గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు గ్రామస్థాయి వరకు అవగాహన కల్పించాలి: కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

**పాఠశాలల నుండి గ్రామైక్య సంఘాల వరకు కౌన్సిలింగ్**

**మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు – ఎస్పీ హెచ్చరిక**

నల్గొండ జిల్లా సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర);నల్గొండ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా పట్టణ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మాదకద్రవ్యాల నియంత్రణ సమన్వయ జిల్లా స్థాయి కమిటీ నిర్ణయించింది. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించాలని, మహిళా సంఘాల గ్రామైక్య సమావేశాలలో మాదకద్రవ్యాల అంశంపై చర్చించాలని ఆదేశించారు. నల్గొండ, నకిరేకల్, మిర్యాలగూడ ప్రాంతాలలో డ్రగ్స్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నందున ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన డి-అడిక్షన్ సెంటర్ను వెంటనే ప్రారంభించాలని, అన్ని పీహెచ్సీలలో డ్రగ్ టెస్టింగ్ కిట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో విద్యార్థులను నిరంతరం గమనిస్తూ చెడు వ్యసనాల వైపు వెళితే వెంటనే కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఈ ఏడాది 130 నేర కేసులలో చిన్న వయస్కుల ప్రమేయం ఉందని, మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం షాపులు, బెల్టు షాపుల్లో మైనర్లకు మద్యం విక్రయించకుండా చర్యలు కట్టుదిట్టం చేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, సబ్ కలెక్టర్ కరోలిన్, డీఆర్వో దశరథ్, డీఎఫ్వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# భూసేకరణ చెల్లింపులను వేగవంతం చేయాలి: కలెక్టర్ చంద్రశేఖర్



నల్లగొండ జిల్లా సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర);నల్గొండ జిల్లాలో ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణ చెల్లింపులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. భూసేకరణపై ప్రతివారం నిర్వహించే సమీక్షలో భాగంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ, నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. దిండి, చింతపల్లి, పెండ్లిపాకల, శివన్నగూడెం తదితర రిజర్వాయర్ల కింద భూములు కోల్పోయిన రైతులకు చెల్లింపులు చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినందున ఆయా ప్రాజెక్టుల వారీగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ చెల్లింపులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో రెవెన్యూ, ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి చెల్లింపులు వేగవంతం చేయాలని అన్నారు. అవసరమైన చోట జిల్లాస్థాయి సంప్రదింపుల సమావేశాన్ని నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో తప్పుగా చెల్లింపులు చేయవద్దని, ఇంజనీరింగ్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆయా ప్రాజెక్టులు, రిజర్వాయర్ల కింద సేకరించిన భూములకు సంబంధించి అవార్డు, అలైన్మెంట్, మ్యాపు, జియో కోఆర్డినేట్లతో సహా ఫైలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, డీఆర్వో దశరథ, ఆయా ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరయ్యారు.

# రూ.9.18 కోట్ల డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభం మైనంపల్లి హనుమంతరావు



అల్వాల్, సెప్టెంబర్ 15,(విజన్ ఆంధ్ర) : కౌకూర్‌ను వరద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తో కలిసి కౌకూర్‌లోని కింది బస్తీ ప్రాంతాన్ని సందర్శిం చారు. త్వరలో ప్రారంభం కానున్న బాక్స్ డ్రైన్ పనుల పరిస్థితిని ఆయన పరిశీలించారు. అనంతరం కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఆయన సందర్శించారు. మోడల్ మార్కెట్‌ను ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకుంటాననిఆయన తెలిపారు. కౌకూర్ ప్రాంతాన్ని, ఇక్కడి కాలనీలను వరద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో , అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ పనులకు నిధులు, ఇప్పటికే అనుమతులు తీసుకుని వచ్చినట్లు చెప్పారు. కింది బస్తీ బాక్స్ డ్రైన్ ▪ రూ.2.50 కోట్లు , ప్రియదర్శిని ఎన్‌క్లేవ్‌లోని నాలా నుంచి వెన్‌రాగ్ వరకు రూ.4.30 కోట్లు, వెన్‌రాగ్ ఎన్‌క్లేవ్ నుంచి ఓం శ్రీ గ్రాండ్ వరకు ▪ రూ.2.38 కోట్లు,మొత్తం రూ.9.18 కోట్లతో డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడూ తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడు తూ..ఈ సమస్యలన్నింటినీ గత ఏడాది తాను, స్థానిక ప్రజలతో కలిసి మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగాడం, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ పనులకు అవసరమైన సహకారం అందించారని చెప్పారు. అదే విధంగా విల్లా ఆర్కిడ్స్, జనప్రియ, ప్రశాంత్ విహార్ కాలనీ తదితర ప్రాంతాల్లో రూ.20 కోట్లకు పైగా విలువైన డ్రైనేజీ పనులు ప్రస్తుతం బడ్జెట్ ప్రక్రియలో ఉన్నాయని మల్లికార్జున్ తెలిపారు. ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న వరద, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ పనులు కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంత్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మహిపాల్ రెడ్డి, చిత్ర గోకుల్, బొడ్డి శ్రీనివాస్ యాదవ్, గోకుల్, అల్లి మల్లేష్, పండు, వేణు గౌడ్ , సత్తి రెడ్డి, నరేందర్ రెడ్డి, శివరాజ్, శ్రవణ్, ఆసిఫుల్ల ఖాన్, సయ్యద్ అస్లాం, మహేష్ యాదవ్, కిరణ్, అనురాధ, పుష్ప, వాణి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ వాసుదేవరావు అక్టోబర్ 4న మేనేజింగ్ కమిటీ ఎన్నికలు



ములుగు, సెప్టెంబర్ 15 విజన్ ఆంధ్ర ప్రతినిధి భారత రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.

తెలంగాణ రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను అక్టోబర్ 4న నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, నిర్ణీత కాలపట్టిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. అర్హులైన సభ్యులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ఆదేశించారు.

ఎన్నికల షెడ్యూల్:
- ఎన్నికల అధికారి: ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ధర్మ నాయక్
- ఎన్నికల పరిశీలకుడు: అదనపు కలెక్టర్ ఎం. సంపత్‌రావు
- సెప్టెంబర్ 19: తుది ఓటర్ల జాబితా, ఎన్నికల ప్రకటన విడుదల
- సెప్టెంబర్ 24 (ఉ.10 – మ.1 గం): నామినేషన్ల స్వీకరణ (డిపాజిట్ రూ.10,000)
- సెప్టెంబర్ 25: నామినేషన్ల పరిశీలన
- సెప్టెంబర్ 26: నామినేషన్ల ఉపసంహరణ, మ.3 గంటలకు తుది జాబితా ప్రకటన
- అక్టోబర్ 4 (ఉ.8 – మ.3 గం): పోలింగ్, సా.4 గంటల నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన

అదేరోజు జిల్లా శాఖ చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడి ఎన్నికను నిర్వహిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

# ములుగులో విద్యార్థులకు కంటి పరీక్షలు



ములుగు సెప్టెంబర్ 14 ;విజన్ ఆంధ్ర ప్రతినిధిప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ డా. ఎ. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆర్.బి.ఎస్.కె ములుగు టీమ్–ఎ ఆధ్వర్యంలో ఈ కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో చూపు లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి, వారిని ములుగు ఆప్తాల్మిక్ అధికారి ద్వారా మళ్లీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెల్త్ సూపర్‌వైజర్ బి. గణేష్, ఆర్.బి.ఎస్.కె టీమ్–ఎ మెడికల్ ఆఫీసర్లు డా. మల్లికార్జున్, డా. ఎ. శ్రీలత, ఫార్మసిస్ట్ ఆఫీసర్ కె. మాధురి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్15:(విజన్ ఆంధ్ర) ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, గ్రంథాలయ చైర్మన్ కె.అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్లా మంగ,కౌన్సిలర్ లు,మున్సిపల్ కమిషనర్ ల తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాలను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్ల, కౌన్సిలర్లు కార్తీక్, కృష్ణ వేణి, వర్గాడే గోవింద్, స్వన్న రాణి, భాగ్యలక్ష్మి, జాడి వినోద్, కస్తూరి పుష్ప లత, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, డిసిసి కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన అంకురార్పణ సోమవారం రాత్రి నిర్వహించారు. నేటి (మంగళవారం) సాయంత్రం 6:21 గంటలకు మీన లగ్నంలో ధ్వజారోహణం ఉంటుంది. స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించేందు సీఎం చంద్రబాబు నాయుడు సాయంత్రం 5:30 గంటలకు తిరుమలకు చేరుకోనున్నారు. తిరుపతి ఎస్వీ అగ్రికల్చర్ కాలేజీ హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు వెళ్తారు. బేడి ఆంజనేయ స్వామని దర్శించుకుని, శిరోవస్త్రం స్వీకరిస్తారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి బ్రహ్మోత్సవ పూజలను ప్రారంభిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు ధ్వజారోహణం, పెద్దశేష వాహనం, సెప్టెంబర్ 19న గరుడ వాహనం, సెప్టెంబర్ 22న రథోత్సవం రథయాత్ర నిర్వహిస్తారు. సెప్టెంబర్ 23న చక్రస్నానం, ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా నేటి నుంచి ఆర్జిత సేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు (ప్రొటోకాల్ ప్రముఖులు మినహా), ప్రత్యేక దర్శనాలు, శ్రీవాణి దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ అధికార వర్గాలు తెలిపాయి. 20వ తేదీ వరకు సర్వదర్శనం భక్తులకు జారీ చేసే టోకెన్లను రద్దు చేసినట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఉత్సవం శ్రీవేంకటేశ్వరస్వామికి చేసే అత్యంత వైభవోపేతంగా తొమ్మిది రోజులు నిర్వహించే కార్యక్రమం. మానవాళిని రక్షించినందుకు స్వామివారికి కృతజ్ఞతగా బ్రహ్మదేవుడు తొలిసారి ఈ ఉత్సవాలు నిర్వహించాడని, అందుకే వీటిని బ్రహ్మోత్సవాలు అని పిలుస్తారని పురాణాలు చెబుతున్నాయి. వీటికి చారిత్రక ఆధారాలుగా ఆలయ గోడలపై లభించిన 600కి పైగా శిలాశాసనాలు నిలుస్తున్నాయి.

# మాజీ సీఎం కేసీఆర్‌పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలి

## కొమురవెల్లిలో 21 పట్నాలతో పూజలు



బీబీనగర్, సెప్టెంబర్15, (విజన్ ఆంధ్ర): మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ఇంటి ముందు కాంగ్రెస్ నాయకులు చావు డప్పు కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీసీ జనసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్‌కు ఎలాంటి ఆపద కలగకూడదని,ఆయన ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మల్లన్న స్వామి సన్నిధిలో 21 పట్నాలు వేసి పూజలు చేశారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పట్ల కాంగ్రెస్ నాయకులు కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని నాయకులు మండిపడ్డారు. రాజకీయంగా కేసీఆర్‌ను ఎదుర్కోలేకనే వ్యక్తిగత విమర్శలు,అవమానకర చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి ఇంటి ముందు చావు డప్పు కొట్టించడం తెలంగాణ రాజకీయ సంస్కృతిని దిగజార్చే చర్య అని అన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని,రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుతూ మల్లన్న స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరి యాదవ్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ చేవెళ్ల సంపత్ కుమార్ కురుమ,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ,యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోశాధికారి కొత్తపల్లి ఆనంద్ యాదవ్, శ్రీకృష్ణ యాదవ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్, కడెం బీరప్ప, దొంతరపల్లి పోసిరెడ్డి తదితరులతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి యాదవ, కురుమ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాన్విక రియల్ ఎస్టేట్ & కన్స్ట్రక్షన్స్' కార్యాలయం ప్రారంభం

అల్వాల్, సెప్టెంబర్ 15,(విజన్ ఆంధ్ర): యువత స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి, ఆర్థిక అభ్యున్నతి సాధించాలని అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ ఎంఇఎస్ కాలనీలో మహేందర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ' శాన్విక రియల్ ఎస్టేట్ & కన్స్ట్రక్షన్స్' కార్యాలయాన్ని ఆమె, ప్రారంభించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రియల్ ఏస్టేట్ రంగంపై నిరుద్యోగ దృష్టి సారించాలని సూచించారు. యువత మార్కెట్ పై అవగాహన, ప్రణాళిక, స్థానిక డిమాండ్, స్థానిక బిల్డర్లతో, పెద్దలతో మంచి సంబంధాలు ఏర్పరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు మహేందర్ గౌడ్ కు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, శరన్ గిరి, రాజేందర్, యాదగిరి గౌడ్, మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్‌ది చారిత్రాత్మక కృషి: బడే నాగజ్యోతి

## సెప్టెంబర్ 17న ప్రతి తండా, గూడెంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు



ములుగు, సెప్టెంబర్ 14; విజన్ ఆంధ్ర ప్రతినిధి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి నాగజ్యోతి మాట్లాడుతూ, గిరిజనుల అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన కృషి చారిత్రాత్మకమైనదని అన్నారు. గిరిజన సమాజం ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపిన నాయకుడు కెసిఆర్ అన్నారు. రిజర్వేషన్ల పెంపు చారిత్రక నిర్ణయం:గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, ఈ నిర్ణయం వల్ల విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజన యువతకు ఎంతో మేలు జరిగిందని ఆమె తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గిరిజన సమాజం తరపున కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు తండాలకు గ్రామ పంచాయతీల హోదా:ఎన్నో దశాబ్దాలుగా తండాలు, గూడేలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, వాటిని గుర్తించి నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్వయం పాలనకు అవకాశం కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. తండాలను పంచాయతీలుగా మార్చడం ద్వారా గిరిజనుల ఆత్మగౌరవానికి పెద్దపీట వేసినట్లయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు:గిరిజనుల హక్కులకు నిజమైన భరోసా ఇచ్చింది కేసీఆర్ మాత్రమేనని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను మోసం చేస్తోందని ఆమె విమర్శించారు. గిరిజన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. సెప్టెంబర్ 17న పాలాభిషేకాలుగిరిజన రిజర్వేషన్ల పెంపు నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 17న ములుగు నియోజకవర్గంలోని ప్రతి తండా, గూడెంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించి కృతజ్ఞతలు తెలపనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, గిరిజన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు డిమాండ్

## వినతి పత్రం అందజేసిన బైకాని మహేందర్



ములుగు సెప్టెంబర్ 15;విజన్ ఆంధ్ర ప్రతినిధిసెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ మల్లంపల్లి మండల అధ్యక్షులు బైకాని మహేందర్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మల్లంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించి, విద్యార్థులు, యువతలో చైతన్యం నింపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండి బాబు, ప్రధాన కార్యదర్శి ఎండిగా రాజు, కార్యదర్శి పోతురాజు సంపత్, బయ్యా రాజేందర్, గుగులోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి: బానోత్ వెంకన్న



ములుగు, సెప్టెంబర్ 15 ;విజన్ ఆంధ్ర ప్రతినిధిగిరిజన జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.

ప్రధాన డిమాండ్లు:

1. ఇందిరమ్మ ఇళ్లు: అర్హులైన ప్రతి గిరిజన జర్నలిస్టుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.
2. సాంకేతిక పరికరాలు: ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు కెమెరాలు, ప్రింట్ మీడియా జర్నలిస్టులకు ల్యాప్‌టాప్‌లు అందించాలి. ఆధునిక పరికరాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.
3. శిక్షణ తరగతులు: వార్తా సేకరణ, డిజిటల్ మీడియా, కెమెరా వినియోగం వంటి అంశాలపై ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలి

గిరిజన జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, జిల్లా సభ్యులు పోరిక సునీల్, బానోత్ యోగి, కేతిరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నడి రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

హనుమకొండ, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్) : హనుమకొండ నడిరోడ్డు పై సుబేదారి నాయుడు కుండా బిర్యానీ ఎదురుగా ఉన్న డివైడర్ మధ్యలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి సుబేదారి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



నిర్మల్ జిల్లా,సెప్టెంబర్ 15,(విజన్ ఆంధ్ర); విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం ముథోల్ కేజీబీవీను (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బందికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అన్ని పూటల మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతి పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని తరగతులకు సంబంధించిన సిలబస్ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే ప్రణాళిక ప్రకారం వారిని సిద్ధం చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ఇప్పటివరకు పూర్తయిన సిలబస్, రోజువారిగా అందిస్తున్న భోజనం, వసతి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గణితం సబ్జెక్టుకు సంబంధించి పలు లెక్కలను బోర్డుపై విద్యార్థులతో చేయించి, లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించి, పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. ఏ సబ్జెక్టులో అయినా ఎటువంటి సందేహాలు ఉన్న వెంటనే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సమీపంలో నిర్మాణం చివరి దశకు చేరుకున్న పాఠశాల భవంతిని కలెక్టర్ పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి భవనాన్ని వినియోగానికి తేవాలని తెలిపారు. ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ కొయ్య బొమ్మల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**- పొనికి చెట్ల పెంపకానికి ప్రోత్సాహం..**

**- పుష్కరాల్లో విక్రయాలు, ప్రదర్శనకు స్టాళ్లు**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,సెప్టెంబర్ 15,(విజన్ ఆంధ్ర); నిర్మల్ కొయ్య బొమ్మల కళను పరిరక్షిస్తూ, కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని కొయ్య బొమ్మల ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొయ్య బొమ్మల చరిత్ర, తయారీ విధానం, మార్కెటింగ్, కళాకారుల పరిస్థితి, పొనికి కర్ర లభ్యత తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మల్ కొయ్య బొమ్మలకు దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కళ ద్వారా నిర్మల్ జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ కళను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బొమ్మల తయారీకి ప్రధానంగా ఉపయోగించే పొనికి చెట్ల పెంపకానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను నిర్మల్ కొయ్య బొమ్మల మార్కెటింగ్‌కు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాసరలో రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా కొయ్య బొమ్మల ప్రదర్శన, విక్రయాల కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొయ్య బొమ్మల కళ అభివృద్ధి, కళాకారులకు మరింత ప్రోత్సాహం, మార్కెటింగ్ అవకాశాల పెంపు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పరిశీలనలో డీపీవో శ్రీనివాస్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ రాజు, అధికారులు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రైబల్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

***జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం సమర్పించిన ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లకావత్ రమేష్..***



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : మంచిర్యాల పట్టణంలో మంగళవారం జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ సందర్శించారు ఈ సందర్భంగా గిరిజన ట్రైబల్ జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు లకావత్ రమేష్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లకావత్ రమేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ట్రైబల్ జర్నలిస్టులు రాత్రింబవళ్లు గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలపై నిత్యం వెలుగులోకి తెస్తూ అధికారులకు నాయకులకు సమన్వయం చేసి సమస్యలు పరిష్కరిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ నుండి అక్రిడేషన్ కార్డు ఒక బస్సుపాసు మినహ ఇతర సదుపాయాలు ప్రభుత్వం కల్పించలేదన్నారు. సుదీర్ఘ కాలంగా గిరిజన ప్రాంత సమస్యలను వెలికితీస్తూ జర్నలిస్టుగా సేవలందిస్తు ఆర్థికంగా వెనుకబడి సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, గిరిజన ప్రాంతాల్లో నాన్ ట్రైబల్ జర్నలిస్టులు అనే సాకుతో మాకు వచ్చే అవకాశాలు కోల్పోతున్నామన్నారు. జర్నలిస్టులకు ట్రైబల్ జర్నలిస్టులకు హెల్త్ కార్డు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి కాకుండా కార్పొరేట్ ఆస్పత్రిలో క్యాష్ లెస్ వైద్యం అందించాలని కోరారు. గత నాలుగు సంవత్సరాల నుండి జర్నలిస్టులకు ట్రైన్ పాస్ ఇవ్వడం లేదని, అందుకు సంబంధించిన అంశంపై చర్చించి ట్రైన్ పాస్ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. అలాగే మంచిర్యాల జిల్లా ప్రాంతంలో గిరిజన పిల్లల చదువు కొరకు ఒక బాలుర ఒక బాలికల గురుకులం మంజూరు చేసేందుకు కృషి చేయాలని, మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి గిరిజనుల పిల్లలు వేరే ప్రాంతాలకు వెళ్లి చదవాల్సిన పరిస్థితి వస్తుందని దీనిని దృష్టిలో పెట్టుకొని గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 120 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.39,43,000 /- విలువైన చెక్కులను అలంపూర్ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తోందని అన్నారు. ఈ సహాయాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యునాని వైద్యశాల ఉంది.. వైద్యుడే లేడు!

**- ఏడాదిగా డాక్టర్ లేక ప్రజలకు వైద్యం దూరం**

**- డిప్యూటేషన్‌పై పంపారు.. తిరిగి నియమించడం మరిచారా?**

**- గుండాల యునాని వైద్యశాలపై అధికారుల నిర్లక్ష్యం**




గుండాల, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన యునాని వైద్యశాల.. వైద్యుడు లేక వెలవెలబోతోంది. గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొనసాగుతున్న యునాని వైద్యశాలలో గతంలో డాక్టర్, ఫార్మసిస్ట్, అటెండర్ అందుబాటులో ఉండటంతో ప్రజలకు వైద్య సేవలు అందేవి. వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులను వైద్యుడు పరీక్షించి అవసరమైన మందులు అందించేవారు. దీంతో యునాని వైద్యంపై నమ్మకం ఉన్న అనేక మంది ఈ వైద్యశాలను ఆశ్రయించేవారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ గత ఏడాది కాలంగా మరో వైద్యశాలకు డిప్యూటేషన్‌పై పంపినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటి నుంచి గుండాల యునాని వైద్యశాలకు వైద్యుడు లేకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**"డాక్టర్ లేకుంటే వైద్యశాల ఎందుకు?**

వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా యునాని వైద్యంపై ఆధారపడే పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

**"అధికారుల దృష్టికి వెళ్లినా పరిష్కారం ఏదీ?**

ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ వైద్యశాలలోనే వైద్యుడు లేకపోవడంపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక వైద్యుడిని డిప్యూటేషన్‌పై పంపిన తర్వాత ఆ స్థానంలో ప్రత్యామ్నాయంగా మరో వైద్యుడిని ఎందుకు నియమించలేదని ప్రశ్నిస్తున్నారు.

**"కలెక్టర్ స్పందించాలి"**

గుండాల యునాని వైద్యశాలలో వెంటనే వైద్యుడిని నియమించి పూర్తిస్థాయి వైద్య సేవలను పునరుద్ధరించాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్యశాలను నిరుపయోగంగా మారకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసా

**- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**



నిజామాబాద్ సెప్టెంబర్15:( ఆంధ్ర ) నిజామాబాద్ పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంర్ఫ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని అన్నారు. ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ మానవతా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, ఆపద సమయంలో వారికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే సీఎంఆర్ఎఫ్ పథకం అనేక కుటుంబాలకు ఉపశమనం కల్పిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు నిజామాబాద్ పట్టణంలోని వివిధ డివిజన్లకు చెందిన 46 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.32 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు షబ్బీర్ అలీ వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయం మరింత చేరువయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పారదర్శకంగా అమలవుతోందని షబ్బీర్ అలీ అన్నారు. ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పైరవీలు, అదనపు ఖర్చులకు తావు లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబానికి వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని షబ్బీర్ అలీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల లలిత, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణ, జావిద్ అక్రమ్, కరీం, రత్నాకర్, ఫహీం, అరుణ్ ఖాన్, హాఫిజ్ లైక్ ఖాన్, అహ్మద్, నయీమ్ షహరాన్, పాపా ఖాన్, జాఫర్ హుస్సేన్, వహీద్, ముజాహిద్ ఖాన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- ప్రజలకు అసౌకర్యం కలగకుండా శాఖల సమన్వయం అవసరం**

**- నల్లచెరువు ట్యాంక్‌బండ్ సందర్శన, ఏర్పాట్ల పరిశీలన**

**- ఈ నెల 25 నాటికి నూతన టౌన్ హాల్ పూర్తి చేయాలని ఆదేశం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని నల్లచెరువు ట్యాంక్‌బండ్‌ను సందర్శించిన ఆయన, నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నల్లచెరువు వద్ద 300 విగ్రహాల నిమజ్జనం పట్టణంలో విగ్రహాల ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులు, నల్లచెరువు వద్దకు రానున్న విగ్రహాల సంఖ్యను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సుమారు 300 విగ్రహాలు నిమజ్జనమయ్యే అవకాశం ఉందని పోలీసులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనం జరిగే రోజుల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్యాంక్‌బండ్ వద్ద తగినంత లైటింగ్, స్పష్టమైన సమాచారం అందించేందుకు మైక్ ప్రకటనల వ్యవస్థను ఏర్పాటు చేయాలి. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం అవసరమైన క్రేన్లను ముందస్తుగా సిద్ధంగా ఉంచాలి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లైఫ్ జాకెట్లతో కూడిన శిక్షణ పొందిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి. నిమజ్జన సమయంలో సాధారణ ప్రజలు ఎవరూ నీటిలోకి దిగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలి. విద్యుత్ తీగలు, లైటింగ్ ఏర్పాటులో ప్రమాణాలు పాటించాలి. విద్యుత్, పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి నిమజ్జనాన్ని వేగంగా పూర్తి చేయాలి.

**ఈ నెల 25 నాటికి నూతన టౌన్ హాల్ ప్రారంభం**

అనంతరం, పాత మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన టౌన్ హాల్‌ను కలెక్టర్ పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను వేగవంతం చేసి ఈ నెల 25వ తేదీ నాటికి ప్రారంభానికి పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పాటించాలి.. పాఠశాల వద్ద మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన నిఘా ఉంచాలి

**- కోయిలకొండలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీలు**

**- ఎంపిడిఓ ఆఫీస్, ఆసుపత్రి, హాస్టల్, పాఠశాలల్లో విస్తృత తనిఖీలు**

**- రోగికి తక్షణమే ఇన్సులిన్ తెప్పించి అందించిన కలెక్టర్**

**- పాఠశాలలు, నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని ఆదేశం**





కోయిలకొండ, సెప్టెంబర్ 15 ( విజన్ ఆంధ్ర): మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం కోయిలకొండ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, సంక్షేమ సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పర్యటనలో భాగంగా ఎం.పి.డి.ఓ కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి.హెచ్.సి), బి.సి బాలుర సంక్షేమ వసతి గృహం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి సేవలు, పారిశుద్ధ్యం, సిబ్బంది హాజరును క్షుణ్ణంగా పరిశీలించారు.ముందుగా ఎం.పి.డి.ఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రజా వినతుల పరిష్కారం, పిటిషన్ల స్థితిగతులపై సమీక్షించారు. పంచాయతీ కార్యదర్శుల ఫేస్ రికగ్నిషన్, డి.ఎస్.ఆర్ హాజరును తనిఖీ చేశారు. బూరుగుపల్లి సర్పంచ్‌తో మాట్లాడి గ్రామంలో పెండింగ్ బిల్లులు, అభివృద్ధి పనుల నిధుల వినియోగంపై ఆరా తీశారు. చెక్కులపై సంతకాల వివాదాన్ని ఉపసర్పంచ్‌ను పిలిపించి వెంటనే పరిష్కరించాలని ఎంపీడీఓను ఆదేశించారు.సి.హెచ్.సి తనిఖీ సందర్భంగా మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, రోగులతో నేరుగా మాట్లాడారు. ఐరన్ మాత్రలు, ఇన్సులిన్ అందుబాటులో లేవని రోగులు తెలపడంతో తక్షణమే జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి ఇన్సులిన్‌ను తెప్పించి బాధితుడికి అందజేశారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.బి.సి. బాలుర వసతి గృహంలో విద్యార్థుల మెనూ, సరుకుల నిల్వలను పరిశీలించి నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. అనంతరం జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పారిశుద్ధ్యం, ఫాగింగ్ వివరాలను హెచ్‌ఎమ్‌ను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి గదిలో పనిచేయని ఫ్యాన్‌కు వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. పాఠశాల పరిసరాలలోని దుకాణాల్లో విద్యార్థులకు ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించకుండా నిరంతర నిఘా ఉంచాలని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోయిలకొండ ఎం.పి.డి.ఓ ధనుంజయరావు మరియు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను సైతం లెక్కచేయని ఎమ్మెస్ ఆమ్స్ ప్రో లైఫ్ సైన్స్ కంపెనీపై చర్యలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య**

మహబూబ్ నగర్ క్రైమ్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : బాలనగర్ మండలం ఉడిత్యాల గ్రామంలో వెలసిన ఎమ్మెస్ ఆన్స్ ప్రో లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సర్వేనెంబర్ 631/ఎ 1 పరిశ్రమ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ కనీస వేతనాలు చెల్లించకుండా శ్రమదోపిడి చేస్తున్న పరిశ్రమ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య జిల్లా కలెక్టర్ కు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఉడిత్యాల గ్రామంలో ఎమ్మెస్ ఆమ్స్ ప్రో లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంబర్ 631/ఎ 1 పరిశ్రమ నందు గత 4,5 సంవత్సరాల నుండి జనరల్ షిఫ్ట్ లో దాదాపు 150 మంది, మిగతా షిఫ్ట్ లలో దాదాపు 40 మంది కార్మికులతో పరిశ్రమ యాజ మాన్యం పనిచేయుచుకుంటున్నారు. వారికి ఈఎస్ఐ, ఈపీఎఫ్ లను చెల్లించకుండా చట్టాలను ఉల్లంఘిస్తూ పరిశ్రమ యాజమాన్యం శ్రమదోపిడి చేస్తున్నారు. ఇట్టి విషయమై ఏ కార్మికుడు ప్రశ్నించిన మరుసటి రోజు అతని ఉద్యోగం ఉండదని యాజమాన్యం కార్మికులను బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ పరిశ్రమ పేరు లేబర్ ఆఫీసు నందు నమోదు కాలేదంటే పరిశ్రమలో ఎంత మేరా నియంతృత్వం ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎమ్మెస్ ఆమ్స్ ప్రో లైఫ్ సైన్స్ ప్రైవేట్ పరిశ్రమ ప్రారంభమై నేటికి ఐదు సంవత్సరాలు దాటుతున్న మహబూబ్నగర్ లేబర్ ఆఫీస్ నందు పరిశ్రమ పేరు నమోదు కావకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కావున కార్మిక చట్టాలను లెక్కచేయని, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఎమ్మెస్ ఆమ్స్ ప్రో లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 17ను 'విమోచన దినోత్సవంగా' నిర్వహించాలి

**- 'తెలంగాణ సప్త సంకల్పాలు' అమలు చేయాలని**

**- అధికారులకు బీజేపీ వినతి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర) : సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా నిర్వహించాలని, చారిత్రక పరిరక్షణకు 'తెలంగాణ సప్త సంకల్పాలు' అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని మధుసూదన్, సేవా సంకల్పం అభయాన్ పట్టణ కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ టి.వినోద్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాల నుంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించిందని, ఈ పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 17ను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి. హైదరాబాద్‌లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 'స్టాట్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ' భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో 'హైదరాబాద్ తెలంగాణ విమోచన మ్యూజియం' స్థాపించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో 'విమోచన స్మృతి కేంద్రం' ఏర్పాటు చేసి శ్రీశీఘ్రశ్రీ వీరుల చరిత్రను నమోదు చేయాలి. నిజాం పాలన, ఆపరేషన్ పోలో, విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. బైరాన్‌పల్లి, పరకాల వంటి పోరాట ప్రాంతాల్లో విమోచన స్మారక స్థూపాలను నిర్మించాలి. పోరాట కేంద్రాలు, కోటలను అనుసంధానిస్తూ 'తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్' అభివృద్ధి చేయాలి. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, కేతూరి బుడ్డన్న, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, పెద్దిరాజు, వారణాసి కల్పన, బాశెట్టి శ్రీనివాసులు, నక్క మహేష్, ఖలీల్, తిరుపతా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి అధికారులు నిరంతరం కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 15,(విజన్ ఆంధ్ర); జిల్లాలోని స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి అధికారులు నిరంతరం కృషి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో చేరే విధంగా చూడాలన్నారు. మహిళా సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మంజూరు చేసిన రుణాలు, మొత్తం రుణ లక్ష్యం, రుణాల తిరిగి చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుణ మంజూరు లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలన్నారు. మహిళా సంఘాలకు రుణాలు అందించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలని చెప్పారు. మహిళా సంఘాలకు రుణాలు అందిస్తే స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదుగుతారని చెప్పారు. ఎస్ హెచ్ జి మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని వివరించారు. డిజిటల్ చెల్లింపులలో వారిని ప్రోత్సహించాలని తెలిపారు. రుణాల తిరిగి చెల్లింపులో డిజిటల్ మాధ్యమాలు వినియోగించేలా వారికి శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సోమవారం అదనపు కలెక్టర్ వెంకటాచారిలతో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ స్వర్ణలత, తహసీల్దార్ లక్ష్మినారాయణ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ,సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# సొంత వ్యాపారాలతో యువత ముందుకు రావాలి

**- ప్రభుత్వ విప్ వేముల వీరేశం**



చిట్యాల సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపాలిటీ 09వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేశ్ నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ బ్రిక్స్ కంపెనీ ప్రారంభించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంతంగా ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి కల్పించేలా యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని, ఏర్పుల పరమేశ్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, వ్యాపారం లాభసాటిగా సాగి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏద్దులపూరి కృష్ణ, కౌన్సిలర్లు,కోనేటి ఎల్లయ్య, జర్రిపోతుల సత్యనారాయణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 25 కిలోల రాజ్మా గింజలతో వినాయక విగ్రహం



కాగజ్‌నగర్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడలో శ్రీ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని సుమారు 25 కిలోల రాజ్మా గింజలను ఉపయోగించి ప్రత్యేకమైన గణపతి విగ్రహాన్ని తయారు చేశారు. సుమారు రెండు నెలల పాటు మండలి సభ్యులు శ్రమించి ఈ వెరైటీ గణపతిని రూపొందించారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా ప్రత్యేకతను చాటే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని మండలి సభ్యులు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా కాపువాడలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా పర్యావరణానికి హాని కలగకుండా వెరైటీ గణపతులను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది రాజ్మా గింజలతో గణపతి విగ్రహాన్ని రూపొందించాలనే ఆలోచనతో రెండు నెలల ముందుగానే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రాజ్మా గింజలను ప్రత్యేక పద్ధతిలో అమర్చి ఆకర్షణీయంగా విగ్రహాన్ని తీర్చిదిద్దారు. రాజ్మా గింజలతో తయారు చేసిన గణపతి విగ్రహం స్థానిక ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. విగ్రహాన్ని చూసేందుకు భక్తులు, పట్టణ ప్రజలు ఆసక్తిగా తరలివస్తున్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని శ్రీ సాయి గణేష్ మండలి సభ్యులు తెలిపారు. సంప్రదాయ భక్తితో పాటు పర్యావరణ హితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ మండలి యూత్ సభ్యులు గాలి సుమన్, పిరిసింగుల జయచందర్, గజ్జి ఈశ్వర్, ఇల్లాకుల వినోద్, గజ్జి మహేష్, చెట్టుకింద సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ రవి



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 ( విజన్ ఆంధ్ర ) : ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ )ప్రక్రియలో భాగంగా హనుమకొండ న్యూరాయపుర లోని 78వ పోలింగ్ కేంద్రంలో నో మ్యాపింగ్, అనామలీస్ జాబితాలోని ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన విచారణ కేంద్రంలో కొనసాగుతున్న విచారణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలు, నోటీసుల జారీ, ఇప్పటి వరకూ ఎంతమంది ఓటర్లు ధ్రువ పత్రాలు సమర్పించారు, ఎన్ని విచారణ చేశారు, ఇంకా ఎన్ని చేయాల్సి ఉందనే వివరాలను ఏఈఆర్వోలు, బీఎల్వోలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జాబితాలోని ఓటర్లు సమర్పించిన ధ్రువ పత్రాల విచారణ ప్రక్రియను పరిశీలించారు. విచారణ ప్రక్రియకు హాజరైన ఓటర్లతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్ల ధ్రువ పత్రాల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాబితాలో ఉన్న ఓటర్లు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తుది ఓటర్ల జాబితాలో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏఈఆర్వో/తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఏఈఅర్వో నాగరాజు, బీఎల్వో సూపర్వైజర్ కవిత, బీఎల్వోలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి 'ఆళ్ల నాని' మృతి.

**- గుండెపోటుతో విశాఖలో కన్నుమూత.**

ఏలూరు, సెప్టెంబర్ 15 : మాజీ మంత్రి 'ఆళ్ల నాని' గుండెపోటుతో కన్నుమూసారు. జగన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆళ్ల నాని, తొలుత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా సేవలు అందించారు. వైఎస్‌రాజశేఖరరెడ్డి హాయాంలో యువజన కాంగ్రెస్ నాయకునిగా కొనసాగిన నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన ఇటీవలే టీడీపీలో చేరారు. ఆళ్ల నాని మృతితో ఏలూరులో విషాదం నెలకొంది. నాని పార్థీవదేహాన్ని విశాఖపట్నం నుండి ఏలూరు తీసుకొచ్చి ఏలూరులో అంత్యక్రియలు జరపనున్నారు.

# బి.ఆర్.ఎస్. అంటేనే అబద్ధాల పార్టీ...

**- టిఆర్ఎస్ పార్టీ అబద్ధాల ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు..**

**- మహిళా సంఘాలను అన్ని రంగాలలో కోటీశ్వరులు చేయడం సీ.ఎం.లక్ష్యం...**





మోర్తాడ్ సెప్టెంబర్ 15:( విజన్ ఆంధ్ర ) : టిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని, ఆ పార్టీ చేసే ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క విమర్శించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన సంబరాల కార్యక్రమాలకి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సభ వేదికలో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్కకు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బాల్కొండ నియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చేస్తున్న దుష్ప్రచారాలను ఎవరు నమ్మకూడదని, అసెంబ్లీలో అత్యున్నత కాలంలో ఉన్న స్పీకర్ ను టిఆర్ఎస్ ఎమ్మెల్సీ అసభ్య పదజాలతో దూషించి, అంతేకాకుండా అసెంబ్లీ ముందు గల మహిళల పోలీసులపై టిఆర్ఎస్ ప్రజాప్రతిని ధులు అసభ్యంగా ప్రవర్తించి, అసభ్యంగా మాట్లాడడం టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల తీరుకు నిదర్శనంగా నిలిచిందన్నారు. అంతేకా కుండా అబద్ధపు ప్రచారాలు చేస్తూ, అసభ్యంగా ప్రవర్తిస్తూ మళ్లీ ఢిల్లీకి వెళ్లి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులకే రెండు నాలుకల ధోరణి అవలంబించడం వారికే తగిందన్నారు. రాష్ట్ర మహిళల సంఘాల మహిళలను అభివృద్ధిలో కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గత బిఆర్ ఎస్ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడి అందినంత దోచుకున్నారని, దీంతో రాష్ట్రంలో బడ్జెట్ కొరత ఏర్పడిందని, అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి తో పాటు, తమ మంత్రులు సైతం ఆర్థికంగా తెలంగాణ బలపాడే విధంగా కృషి చేస్తూ, విడతల వారీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, అందుకే కాంగ్రెస్ నాయకులు ఒకే మాట మీద ఉంటూ, తాము లోటు బడ్జెట్ వల్ల కొంత సమయం కావాలని చెబుతున్నామని, అయినప్పటికీ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, మళ్లీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. రైతులకు కూడా అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అండగా నిలిచి కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో, జిల్లా నాయకులు, బాల్కొండ నియోజకవర్గం స్థాయి నాయకులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఈ సభ సమావేశానికి విచ్చేసి జయప్ర దం చేశారు. మంత్రి సీతక్క సమావేశాన్ని జయప్రదం చేసిన అన్ని వర్గాల ప్రజలకు, నాయకులకు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యా రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది

**- మంత్రి వివేక్ వెంకటస్వామి**



మందమర్రి, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేస్తుందని,విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షేర్ ద విజన్ ఖమ్మం సంస్థ ప్రతినిధి పి.నారాయణ అందజేసిన వాటర్ బాటిల్,నోట్ పుస్తకాలు,క్రీడా సామాగ్రి కిట్లను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ,సంస్థ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. పాఠశాల రూఫింగ్ పనుల కొరకు 30 లక్షల రూపాయల డిఎంఎఫ్టి నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం,ఏకరూప దుస్తులను అందిస్తున్నట్లు చెప్పారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని గుర్తు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ రాణి,పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మాట తప్పడం, మడమ తిప్పడ మే రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్

**-సమస్యలు తీర్చాలని అడిగితే ఉద్యోగులు, ఉపాధ్యాయులను బెదిరిస్తున్నడు**

**- ఉద్యోగులంటే మీ బానిసలు కాదని గుర్తు పెట్టుకోండి**

**- ఈ నెల 18 లోగా వారికిచ్చిన హామీలు నెరవేర్చాలి**

**- లేదంటే హైదరాబాద్ దిగ్భంధానికి ఉద్యోగ సంఘాలు సిద్ధం కావాలి**

**- వారి పోరాటానికి అన్ని విధాలుగా టీఆర్ఎస్ మద్దతుగా నిలుస్తుంది**

**- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**




నిజమహల్ సెప్టెంబర్15 :( విజన్ ఆంధ్ర) : మాట తప్పడం, మడమ తిప్పడం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్ అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఆయన విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మంగళవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న ఉద్యోగులను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి బెదిరింపులకు భయపడేందుకు ఉద్యోగులు బానిసలు కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాలేదని, కాంగ్రెస్ సర్కార్ పని కూడా అయిపోయిందని తేల్చిచెప్పారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చాక ఉద్యోగులు సంతోషంగా, గౌరవంగా ఉండేలా చూస్తామని, వాళ్లను అభివృద్ధిలో డెవలపర్స్ గా చేస్తామన్నారు.

***అది రేవంత్ ట్రేడ్ మార్క్***

ఉద్యోగులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని అన్నారు. ఉద్యోగులకు ఇచ్చే డీఏలు, పీఆర్సీ, పెన్షన్లు, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవే సమస్యలపై గత ప్రభుత్వాన్ని ఇష్టమొచ్చినట్లు తిట్టిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఎందుకు మేలు చేయడం లేదని ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న ఉద్యోగులను బెదితీస్తూ వాళ్ల నోరు మూయించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం బెదిరింపులకు భయపడేందుకు వాళ్లు బానిసలు కాదని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలను అడిగే విషయంలో ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదని కవిత భరోసా ఇచ్చారు. తల్లి కాంగ్రెస్ తోనే పోరాడి తెలంగాణ తెచ్చుకున్న మనకు ఈ పిల్ల కాంగ్రెస్ తో పోరాటం చేయడం ఓ లెక్క కాదు అని అన్నారు. ఉద్యోగులకు గత 32 నెలలుగా ఆరు డీఏలు బకాయిలు పెట్టారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన కరవు భత్యాన్ని ఈ ముఖ్యమంత్రే మింగేశారన్నారు. ఏ ప్రభుత్వమైనా పారదర్శకమైన పాలన అందించాలంటే అందుకు ప్రభుత్వ ఉద్యోగులదే కీలక పాత్ర అని కవిత చెప్పారు. అలాంటి ప్రభుత్వ ఉద్యోగులను చిన్న చూపు చూస్తూ వారి పట్ల రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట తప్పడం, మడమ తిప్పడం అనేది రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్ అని కవిత విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు.

***టీచర్ల తో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ గెలవలేదు***

ప్రభుత్వ టీచర్లు, ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మళ్లీ గెలవలేదని కవిత గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ కూడా మళ్లీ గెలవదని కవిత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క టీచర్, ప్రభుత్వ ఉద్యోగి కూడా సంతోషంగా లేరని చెప్పారు. ముఖ్యంగా టీచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి అమానుషంగా ఉందన్నారు. వారికి ఇవ్వాల్సిన ప్రమోషన్లు ఇవ్వటం లేదని, డీఏ బకాయిలు పెండింగ్ పెడుతున్నారన్నారు. పైగా ఎప్పుడు ఏదో రిపోర్ట్ పేరుతో వాళ్లు చదువు చెప్పకుండా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 40 శాతం పోస్టులు ఖాళీలు ఉంటే వాటిని భర్తీ చేయకుండా ఉన్న టీచర్లను సరిగా చూసుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2003 లో రిక్రూట్ అయిన టీచర్లకు ఓపీఎస్ అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. వారి పెన్షన్ విధానాన్ని ఓపీఎస్ కు బదిలీ చేస్తే ప్రభుత్వానికి రూ. 2 వేల కోట్లు వస్తాయని చెప్పారు. ఈ విషయం కూడా ముఖ్యమంత్రి తెలియదని కవిత ఎద్దేవా చేశారు. వెంటనే వారిని ఓపీఎస్ కు మార్చి వచ్చే 2 వేల కోట్లతో ప్రభుత్వ టీచర్లు, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కవిత డిమాండ్ చేశారు.

***18 లోగా సమస్యలు పరిష్కరించాలి***

ఎన్నికలకు ముందు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు అడిగితే బెదిరింపులకు దిగుతున్నాడని కవిత మండిపడ్డారు. కనీసం ఉద్యోగుల హెల్త్ కార్డు కూడా పనిచేయని పరిస్థితి ఉందన్నారు. ఏ ప్రైవేట్ హాస్పిటల్ లోనైనా హెల్త్ కార్డు చెల్లుబాటు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్పిన చేసేందుకు టీఆర్ఎస్ సిద్ధంగా ఉందని కవిత అన్నారు. ఒకవేళ హెల్త్ కార్డు పనిచేయకపోతే ఈ ముఖ్యమంత్రి రాజీనామా చేస్తారా అంటూ కవిత ఛాలెంజ్ విసిరారు. పోలీసుల పరిస్థితి కూడా బాగాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి రావాల్సిన ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని...2003 లో రిక్రూట్ అయిన వారికి ఓపీఎస్ పెన్షన్ సిస్టం అమలు చేయాలన్నారు. ఏ ప్రభుత్వంలోనైనా ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా లేకుంటే పరిపాలన ఎక్కడికక్కడ పడకేస్తుందన్నారు. రాష్ట్రంలోని 206 ఉద్యోగ సంఘాలు జేఏసీ గా ఏర్పడి ప్రభుత్వం ముందుంచిన 37 డిమాండ్లలో చాలా వరకు డబ్బుతో సంబంధం లేనివేనని అన్నారు. 317 జీవో సహా చాలా సమస్యలను ప్రభుత్వం సులభంగా పరిష్కరించే పరిస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఉద్యోగ సంఘాలు కూడా ప్రభుత్వానికి భయపడి ధర్నాలను పోస్ట్ పోన్ చేసుకుంటుండంతో కిందిస్థాయి ఉద్యోగుల్లో ఉద్యోగ సంఘాలపై నమ్మకం లేకుండా పోతోందన్నారు. తమ డిమాండ్ల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎట్టి పరిస్థితుల్లో భయపడాల్సిన అవసరం లేదని కవిత భరోసా ఇచ్చారు. ఈ నెల 18 లోగా సమస్యలు పరిష్కారిస్తామని ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని కవిత గుర్తు చేశారు. ఒక వేళ 18 వ తేదీ లోగా సమస్యలు పరిష్కారం కాకపోతే హైదరాబాద్ దిగ్భంధనానికి ఉద్యోగ సంఘాలు పిలుపునివ్వాలని కవిత కోరారు. వారికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణ రక్షణ సేన రానున్న రోజుల్లో కచ్చితంగా అధికారంలోకి వస్తుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులను డెవలపర్స్ పార్టనర్స్ చేస్తామన్నారు. వారంతా సంతోషంగా ఉండేలా వారిని గౌరవించుకుంటామన్నారు.

***ఉద్యోగ సంఘాలు కూడా నష్టం చేస్తున్నయ్***

ఉద్యోగులకు మేలు చేయాల్సిన సంఘాలు కూడా ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి నష్టం చేస్తున్నాయని టీఎస్టీయూ స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాల కోసం అడిగితే కేసులు పెట్టారని...ఈ ప్రభుత్వంలో అన్ని ఇస్తామంటూ ఏమీ ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కవిత ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్న నమ్మకం తమకుందని ఆయన చెప్పారు. అటు ఆర్టీసీ లో ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడి ఉందని...దాదాపు 16 గంటలు వారితో పనిచేయిస్తున్నారన్నారని ఆర్టీసీ ఉద్యోగుల సంఘాల నాయకులు సంజవ్ చెప్పారు. ఈ విధానం మారే విధంగా పోరాటం చేయాలని కవితకు ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కారణాలకే ఉద్యోగాల నుంచి తొలగించిన చాలా మందిని కవిత పోరాటం కారణంగానే మళ్లీ ఉద్యోగాలకు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఐతే ఆర్టీసీ లో శ్రమ దోపిడీ లేకుండా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, టీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి శ్రీనివాస్, కనిష్క మహేందర్ రెడ్డి, విద్యావేత్త ధరణి రాణి పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమ ఇసుక నిల్వలు

## కాసుల కక్కుర్తిలో అక్రమార్కులు..!

**- చోద్యం చూస్తున్న అధికారులు**



పర్యావరణానికి తీవ్ర విఘాతం

మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : మంచిర్యాల ప్రాంతంలో అక్రమ ఇసుక దందా మూలముళ్ళు చాటున జోరుగా సాగుతోంది. గోదావరి , రాళ్ల వాగు తీరాల నుంచి రాత్రికి రాత్రే తరలించిన ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా రహస్య ప్రాంతాల్లో డంప్ చేస్తూ అక్రమార్కులు కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకపోయినా, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తూ దర్జాగా ఇసుక నిల్వలను (స్టాక్ యార్డులు) ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



**రహస్యంగా డంపింగ్.. కృత్రిమ కొరతతో దందా!**

అక్రమార్కులు స్థానిక వాగులు, నదుల నుంచి అధికారిక అనుమతులు లేకుండా ఇసుకను తోడేస్తున్నారు. ఆ తరువాత ఆ ఇసుకను పట్టణాల శివారు ప్రాంతాలు, పొలాలు, చెట్ల పొదల్లో రహస్యంగా నిల్వ చేస్తున్నారు. కృత్రిమ కొరత మార్కెట్‌లో ఇసుక దొరకకుండా కృత్రిమ కొరత సృష్టించి, ఆపై తాము అక్రమంగా దాచిన ఇసుకను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారు. రాత్రి వేళల్లో రాకపోకలు: పగటిపూట నిశ్శబ్దంగా ఉంటూ, రాత్రి వేళల్లో ట్రాక్టర్ల లో ఇసుకను గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు.

**భారీగా ధరల దోపిడీ:**

సాధారణ వినియోగదారులకు, ఇళ్లు నిర్మించుకునే సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకుండా పోవడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో అక్రమార్కులు అడిగినంత చెల్లించాల్సి వస్తోంది.

అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరిపి ఒకేచోట భారీ ఎత్తున నిల్వ చేయడం వల్ల భూగర్భ జలాలు అట్టడుగుకు పడిపోతున్నాయి. అటు పరిమితికి మించి (ఓవర్ లోడ్) ఇసుకను రవాణా చేస్తుండటంతో ప్రధాన రహదారులు ధ్వంసమై గుంతలమయంగా మారుతున్నాయి.

చర్యలు శూన్యం..

**అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**

అక్రమ ఇసుక నిల్వల గురించి తెలిసినా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ సోదాలు నిర్వహించి నిల్వలను సీజ్ చేయాలని, ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజల విజ్ఞప్తి:**

వెంటనే మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలి. అక్రమ ఇసుక డంప్‌లను స్వాధీనం చేసుకుని, బాధ్యులపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మైనింగ్ అధికారులకు సంప్రదించగా వారు ఎవరు అందుబాటులో లేరు.

# రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతులకు రూ.50 లక్షలు నిధులు మంజూరు

***ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడి***

నిజామాబాద్, సెప్టెంబర్ 15 :(విజన్ ఆంధ్ర )నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతులకు రూ. 50 లక్షల నిధులు మంజూరయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మంగళవారం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నగరంలోని వివిధ డివిజన్లకు చెందిన 46 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 32లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతుల కోసం నిధులు అందించాలని ఇదివరకు జిల్లా ఇంచార్జ్ మంత్రిగా వ్యవహరించిన జూపల్లి కృష్ణారావు ను కోరడం జరిగిందని అన్నారు. ఈ మేరకు మంత్రి జూపల్లి పర్యాటక శాఖ ద్వారా రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతుల కోసం 50 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. అదేవిధంగా ఆర్మూర్ పట్టణంలో గెస్ట్ హౌస్ మరమ్మతులకు, సిద్ధుల గుట్ట కాటేజీ, అతిథి గృహం నిర్మాణాలకు 50 లక్షలు, భీమ్గల్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం అభివృద్ధికి రూ. 4 కోట్ల చొప్పున జిల్లాకు మొత్తం రూ. 5కోట్ల నిధులు మంజూరు చేశారని షబ్బీర్ అలీ వెల్లడించారు. ఈ నిధుల కోసం తనతో పాటు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కూడా కృషి చేశారని తెలుపుతూ, ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు ప్రకటించారు. విలేఖరుల సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## సింగూర్ బ్యాక్‌వాటర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



సంగారెడ్డి డెస్క్, విజన్ ఆంధ్ర,సెప్టెంబర్ 15: మనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయిపల్లి గ్రామ శివారులో, సిరూర్‌రాయిపల్లి వంతెన సమీపంలోని సింగూర్ బ్యాక్‌వాటర్‌లో గుర్తు తెలియని పురుషుడి మృతదేహం లభ్యమైంది. మృతదేహం నీటిలో తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నీటిలో నుంచి బయటకు తీశారు.మృతుడి వయస్సు సుమారు 35 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా తెలుస్తోంది. మృతదేహంపై నలుపు రంగు దుస్తులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని ఎవరైనా గుర్తించినా, ఆయన కుటుంబ సభ్యులు లేదా ఆచూకీకి సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, మృతుడి వివరాలు, మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డికి సూర్యచంద్రారెడ్డి ధన్యవాదాలు

**- జిల్లా రైతు సలహా కమిటీ వైస్ చైర్మన్‌గా నియామకం**



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా రైతు సలహా కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన విట్ట సూర్యచంద్రారెడ్డి మంగళవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తన నియామకంలో ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక చొరవ, సహకారం మరువలేనివని సూర్యచంద్రారెడ్డి పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రైతుల సంక్షేమానికి నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. జిల్లాలోని రైతాంగ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాయి చరణ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సర్పంచ్ లింగం, వెంకటేష్, ఆర్యభవన్ శ్రీను, కొత్తకోట చీర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత

**- సిబ్బందికి రెయిన్‌కోట్ల పంపిణీ - వనపర్తి జిల్లా ఎస్పీ సునితారెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర) : శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతికూల వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసు సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వనపర్తి జిల్లా ఎస్పీ సునితారెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆమె ప్రత్యేకంగా రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎండ, వాన, చలి వంటి ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని పేర్కొన్నారు. ఫ్రంట్‌లైన్‌లో పనిచేస్తూ రక్షణ కల్పిస్తున్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సేవలు ఎంతో విలువైనవని, వారి సంక్షేమానికి పోలీసుశాఖ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.సిబ్బంది ఎవరైనా విధి నిర్వహణలో లేదా సంక్షేమానికి సంబంధించి ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వాటి పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బండపల్లి గ్రామ పంచాయతీకి రూ.30 వేల మైక్ సెట్ వితరణ



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా పాన్ గల్ మండలం బండపల్లి గ్రామ పంచాయతీకి దాతలు రూ. 30 వేల విలువైన మైక్ సెట్‌ను బహుకరించారు. మాజీ ఉప సర్పంచ్ కొమారి రఘుపతి నాయుడుతో పాటు జ్ఞానమూర్తి సూర్యనారాయణ వీరాంజనేయులు, శివకుమార్, రాముడు ఉమ్మడిగా ఈ సహాయాన్ని మంగళవారం అందజేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగే అధికారిక కార్యక్రమాలకు, గ్రామంలో పండుగల సమయంలో ప్రజల్లో భక్తిభావాలు పెంపొందించేందుకు ఈ మైక్ సెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని దాతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వసంత, సర్పంచ్ ఆధ్వర్యంలో దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉసేనమ్మ లక్ష్మయ్య నాయుడు, వార్డు మెంబర్ నాగరాజు, గ్రామ నాయకులు తిరుపతయ్య, నరసింహ, శివకృష్ణ, బలరాం, సుధాకర్, బాల గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 18న వనపర్తికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈ నెల 18న వనపర్తి జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదుగురు సభ్యులతో కూడిన కమిషన్ బృందం 18వ తేదీన వనపర్తి పట్టణంలోని సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించనుంది. ఈ సందర్భంగా జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ఇతర సంక్షేమ అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించనున్నారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా కొలను వెంకటేష్ జన్మదిన వేడుకలు




చిట్యాల సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కొలను వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా నార్కట్‌పల్లిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య వెంకటేష్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పేరేపల్లి సర్పంచ్ లింగస్వామి, గుండ్రంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్ గౌడ్, గండమల్ల పురుషోత్తం, ఉప సర్పంచ్ అంతటి శివకుమార్, మాజీ ఉప సర్పంచ్ కిరణ్, దశరథ, వెంకటేష్, రవి, పాండు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భక్తి, భద్రత, బాధ్యతతో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి

**- పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం**

**- పాల్గొన్న జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**





వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 15 (విజన్ ఆంధ్ర) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలు, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పిలుపునిచ్చారు. పోలీసు సిబ్బంది ఐకమత్యం, సమన్వయం, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని సాయుధ దళ (ఏఆర్) ఆవరణలో ప్రతిష్ఠించిన మట్టి గణనాథునికి, ఉత్సవాల్లో రెండో రోజు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు, పోలీసు సిబ్బందికి ఎస్పీ స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం ప్రజలకు నమ్మకమైన, స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమేనని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సానుభూతితో విని తక్షణమే స్పందించాలని సిబ్బందికి ఆదేశించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖ సూచించిన నిబంధనలను పాటిస్తూ, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధరత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పట్టణ ఎస్సై హరిప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు మంజునాథ్ రెడ్డి, పర్వతాలు, సీసీఎస్ ఎస్సై వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ ఎస్సై తిరుపతి రెడ్డి, ఆర్ఎస్సైలు వినోద్, మగ్దూం బారీ, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోవింద్, పోలీసు అధికారులు, సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలి

**- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి**

**- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం తరలింపు ప్రక్రియపై పౌర సరఫరాలు, సహకార శాఖల అధికారులు, కాంట్రాక్టర్లతో అదనపు కలెక్టర్ సమావేశం**



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 ( విజన్ ఆంధ్ర ) : ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ పకడ్బందీగా ఉండేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పౌర సరఫరాలు, సహకార శాఖల అధికారులు, ధాన్యం కొనుగోలు కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన దాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ పై జిల్లా పౌర సరఫరాల శాఖ, ధాన్యం కాంట్రాక్టర్లతో సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం తరలించే వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్ ను ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం తరలింపులో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. స్టోరేజ్ పాయింట్లలో ధాన్యం నిల్వ అవసరాలకు ఉపయోగపడే స్థలాలను సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల డ్రైవర్ల సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపయోగంలో లేని ఫంక్షన్ హాళ్లు, సినిమా హాళ్లను స్టోరేజ్ పాయింట్లుగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మహేందర్, జిల్లా సహకార అధికారి మోహన్, సివిల్ సప్లై డీటీలు భద్రు నాయక్, నాగేంద్ర ప్రసాద్, భాస్కర్ రెడ్డి, ధాన్యం కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 న కలెక్టరేట్లో ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమం

**- ప్రజాపాలన దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి,**



నాగర్ కర్నూలు జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): సెప్టెంబర్ 15 అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో సెప్టెంబర్ 17న జరుపబోయే ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్ల గురించి జిల్లా అధికారులకు తమ శాఖలకు సంబంధించిన పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. చెన్నయ్య, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) దేవ సహాయం, అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి అధికారులందరూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని, జాతీయ పతాకం ఏర్పాటు, సభా వేదిక అలంకరణ, ప్రొటోకాల్ ప్రకారం వీఐపీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలుకల్పించాలన్నారు.అలాగే షామియానాలు, కుర్చీలు, బ్యారికేడ్లు, తాగునీటి వసతి తదితర ఏర్పాట్లనుపర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆహ్వాన పత్రికల పంపిణీ వంటి అంశాల్లోనూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి సందేశం తదితర కార్యక్రమాలకు సంబంధించి అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ప్రతి శాఖకు అప్పగించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డి. ర్. ఓ ,పాండు,కలెక్టరేట్ ఏ.వో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌మాల హైవేపై ప్రజల ఆగ్రహం..!

**- సర్వీస్ రోడ్డు.. లింక్ రోడ్డు లేక అవస్థలు**

**- అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరా..?**

**- నిరసనకు దిగిన రాజోలి మండల ప్రజలు, రైతులు**



రాజోలి సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలో వెళ్తున్న భారత్‌మాల నేషనల్ హైవే కారణంగా మండల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. హైవే నిర్మాణం జరుగుతున్నప్పటికీ సర్వీస్ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో పాటు, హైవేపైకి ఎక్కడానికి అవసరమైన లింక్ రోడ్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపారు. ముఖ్యంగా రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు, వ్యవసాయ పనులకు అవసరమైన వాహనాలను తీసుకెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రధాన రహదారికి చేరుకోవాలన్నా, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలన్నా చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. హైవే నిర్మాణానికి ముందు స్థానిక ప్రజల రాకపోకలు, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని తగిన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమస్యను ఇప్పటికే ఎన్నోసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి పరిష్కారం చూపలేదని ప్రజలు ఆరోపించారు. తమ సమస్యలను పట్టించుకోకపోవడం తోనే నేడు నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. రాజోలి మండల ప్రజలు, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని భారత్‌మాల హైవేకు అవసరమైన సర్వీస్ రోడ్లు, లింక్ రోడ్లు వెంటనే ఏర్పాటు చేయాలని,ప్రజల సమస్యను అధికారులు తక్షణమే పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. లేకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# నేరాల నియంత్రణకు సాంకేతికత!!

**- అప్రమత్తంగా విధులు నిర్వహించాలి**

**- పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి**

**- తీవ్ర నేరాలపై ప్రత్యేక దృష్టి**

**- మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యం**

**- పోక్సో కేసుల దర్యాప్తు వేగవంతం**

**- సీపీ అంబర్ కిషోర్ ఝా**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర): నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ పోలీసులు మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో మంగళవారం ఆగస్టు నెల నేర సమీక్ష నిర్వహించిన ఆయన పెండింగ్ కేసులపై సమగ్రంగా సమీక్షించారు. తీవ్రమైన నేరాలు, మహిళలు, బాలలపై నేరాలు, పోక్సో, ఎస్సీ, ఎస్టీ, ఆస్తి నేరాలు, గంజాయి, రోడ్డు ప్రమాదాలు, అదృశ్యమైన వ్యక్తుల కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎస్ఎల్ నివేదికలు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు యూఐ, పాత కేసులపై డీసీపీలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వారానికోసారి పర్యవేక్షించాలని సూచించారు. నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు నిఘా, విస్తృత గస్తీ, ఆకస్మిక వాహన తనిఖీలు పెంచాలని, సీసీఎస్‌స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఫిర్యాదులపై నిబంధనల ప్రకారం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కోర్టు కేసుల పురోగతిని అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తూ నేర నిర్ధారణ శాతం పెంచేలా కృషి చేయాలని, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూల అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సూచించారు. వినాయక మండపాల్లో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేస్తూ, ప్రతి మండప నిర్వాహకుడి పూర్తి వివరాలను సేకరించి పాయింట్ పుస్తకాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు, కీలక ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండప నిర్వాహకులు నిమజ్జన ఏర్పాట్ల కోసం సంబంధిత శాఖలతో ముందస్తు సమన్వయం చేసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు, రెచ్చగొట్టే లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే సమాచారాన్ని ప్రచారం చేసినా, ఇతరులకు పంపించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియా పర్యవేక్షణకు ప్రత్యేక విభాగం, నియంత్రణ గది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీసీపీలు ఏ.భాస్కర్, బి.రామ్‌రెడ్డి, ఏసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- తాంసి సర్వసభ్య సమావేశంలో ఏఎంసీ చైర్మన్**



ఆదిలాబాద్ జిల్లా (విజన్ ఆంధ్ర బ్యూరో): గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది అన్న దిశగా ప్రభుత్వం పల్లెల్లో మౌలిక వసతులు, ప్రజా సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. తాంసి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యవసాయం, వైద్యం, ప్రాథమిక విద్యతో పాటు వివిధ సంక్షేమ శాఖల ద్వారా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఆయా శాఖల అధికారులు పనుల పురోగతిని వివరించగా, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో చర్చించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆత్మ చైర్మన్ కౌడాల నారాయణ, స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, తహసీల్దార్ గణేష్, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



చిట్యాల సెప్టెంబర్ 15(విజన్ ఆంధ్ర); గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాల బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్యాల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు, విఘ్నాలు తొలగించే వినాయకుడి ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని,రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుడిని ప్రార్థించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్,వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏద్దులపూరి కృష్ణ, కౌన్సిలర్లు,కోనేటి ఎల్లయ్య,కుక్కల మోహన్,జక్రిపోతుల సత్యనారాయణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కంభంపాటి సతీష్,కోసనం అశోక్,రేమిడల నరసింహ, రుద్రవరం లింగస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమీక్ష**



కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 15 (విజన్‌ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్వార్టర్లీ తనిఖీలో భాగంగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత, నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాం భద్రతకు సంబంధించి అమలు చేస్తున్న ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను కూడా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎంల భద్రత, గోదాం నిర్వహణ విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఘన నివాళులర్పించారు. ఇంజినీరింగ్ రంగానికి, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకంఇంజినీర్ల విజ్ఞానం, కొత్త ఆలోచనలు, అంకితభావం దేశ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని మంత్రి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకంసర్ ఎం. విశ్వేశ్వరయ్య చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి తెలిపారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సురక్ష గణపతికి ఘనంగా పూజలు

- కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎస్పీ డి.జానకి, ఐపీఎస్



తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 15: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ సురక్ష గణపతికి మొదటి రోజు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, జిల్లాలో శాంతిభద్రతలు సక్రమంగా కొనసాగాలని, జిల్లా ప్రజలు, పోలీసు సిబ్బంది సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థించారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు మరియు మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులు పోలీసు సిబ్బందిపై, వారి కుటుంబాలపై మరియు జిల్లా ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, పరస్పర సోదరభావంతో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏఆర్ ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు...

# సింగరేణిని కుదిపేసిన అక్షిత ఘటన!!

- అక్షిత రాణి ఆత్మహత్యపై రామగుండంలో కలకలం
- న్యాయం కోసం డిమాండ్ చేస్తున్న మహిళా గళం
- సూసైడ్ నోట్‌లో సంచలన ఆరోపణలు
- అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదా?
- బాధితురాలినే తప్పుపట్టారా?
- అప్రెంటిస్‌లకు రక్షణ కరువైందా?
- దళిత మహిళలకు భద్రత ఏదీ?
- ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని డిమాండ్



శవంతో కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా సంఘాల రాస్తా రోకో



మృతురాలు అక్షిత రాణి

పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర): సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో కలకలం రేపిన బీటెక్ విద్యార్థిని, అప్రెంటిస్ ట్రైనీ తాండ్ర అక్షిత రాణి ఆత్మహత్య ఘటన ఉమ్మడి జిల్లాను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఉద్యోగ శిక్షణలో భాగంగా జీడీకే 2-ఇంక్లైన్ మైన్‌కు వెళ్లిన సమయంలో ఓవర్మెన్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఆమె రాసిన సూసైడ్ నోట్ సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యాన్ని, పోలీసుల ఉదాసీనతను వేలెత్తి చూపుతోంది. తన గోడును జీఎం కార్యాలయానికి, గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు విన్నవించినా న్యాయం జరగకపోగా, బాధితురాలినే తప్పుపట్టేలా అధికారులు వ్యవహరించడం తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది అని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన ఇంజనీరింగ్ విద్యార్థిని నూరేళ్ల జీవితం అర్ధంతరంగా ముగిసిపోవడంతో కార్మిక లోకంలో, ప్రజా సంఘాలలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళా నాయకురాళ్లు గళం విప్పుతున్నారు.



సూసైడ్ నోట్

"సింగరేణిలో దళిత మహిళలకు, అప్రెంటిస్‌లకు రక్షణ కరువైందనడానికి అక్షిత రాణి ఆత్మహత్యే కళ్లముందున్న సాక్ష్యం. ఆ దుర్మార్గుల వేధింపుల గురించి ముందుగానే అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం, పైగా తప్పుదోవ పట్టించడం అత్యంత అమానుషం. ప్రాణాలు కోల్పోయిన ఆ బిడ్డ ఆత్మకు శాంతి చేకూరాలంటే.. కారణమైన జీఎం, మేనేజర్, ఓవర్మెన్, ఏఐటీయూసీ నాయకులతో పాటు వన్ టౌన్ సీఐపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి ఉద్యోగం నుంచి తొలగించాలి. అక్షిత కుటుంబాన్ని కోటి రూపాయల నష్టపరిహారంతో పాటు సింగరేణి ఉద్యోగంతో ఆదుకునే వరకు మా పోరాటం ఆగదు."



**జనగామ స్వప్న (ఎస్సీ ఎస్టీ వన్ ఇంక్లైన్ అసోసియేషన్ పిట్ సెక్రటరీ, ఆర్.టి.ఐ కన్వీనర్)**

"ఉజ్వల భవిష్యత్తు ఉండాల్సిన ఓ బీటెక్ విద్యార్థిని ఇలా బలైపోవడం గుండెల్ని పిండేస్తోంది. శిక్షణ పేరుతో గనులకు వెళ్లిన ఆ అమ్మాయిపై ఓవర్మెన్ అఘాయిత్యానికి పాల్పడితే, యాజమాన్యం బాధ్యులను కాపాడే ప్రయత్నం చేయడం క్షమించరాని నేరం. ఆత్మహత్యకు ముందు ఆమె రాసిన ప్రతీ అక్షరం వ్యవస్థ నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తోంది. పోలీసులు ఇప్పటికైనా సమగ్ర దర్యాప్తు చేపట్టి, కీచకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ అభాగ్య కుటుంబానికి న్యాయం చేయాలి."



**ఏల్పూరి సరిత**
(బీజేపీ పెద్దపల్లి మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్)

## కల్వకుర్తి బస్టాండ్‌లో పార్కింగ్ దుస్థితి.. పిచ్చి మొక్కలతో నరకయాతన

*విషపురుగుల భయంతో ప్రయాణికుల ఆందోళన*







తెలంగాణ స్టేట్ బ్యూరో,విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 15: కల్వకుర్తి ప్రధాన బస్టాండ్ పార్కింగ్ ఏరియా పరిస్థితి దారుణంగా తయారైంది. నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో పార్కింగ్ స్థలం మొత్తం ఏపుగా పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయింది. బస్టాండ్‌లో తమ వాహనాలు పార్క్ చేసిన ప్రయాణికులు తిరిగి వాహనాలు తీసుకువెళ్లేందుకు వెళితే గడ్డి మధ్యలో నుంచి వెళ్లాల్సి వస్తోంది. వాహనాల మధ్యలోనే మొలిచిన గడ్డి కారణంగా కాలు జారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా పెరిగిన గడ్డిలో విషపురుగులు, విష సర్పాలు ఉండే ప్రమాదం ఉందని, చీకటి పడితే పార్కింగ్ వైపు వెళ్లాలంటేనే భయమేస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.

**మూసుకుపోయిన దారి:**

పార్కింగ్ వెనుక భాగం నుంచి సుభాష్ నగర్ కాలనీకి వెళ్లడానికి ఉన్న రహదారి కూడా పిచ్చి మొక్కలతో మూసుకుపోయినట్లుగా తయారైందని స్థానికులు చెబుతున్నారు. వాతావరణ మార్పులతో ఇప్పటికే విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో బస్టాండ్ ఆవరణమంతా పరిశుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లి ఎప్పటికప్పుడు శుద్ధి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్ అధికారులు వెంటనే స్పందించి పిచ్చి మొక్కలను, పెరిగిన గడ్డిని తొలగించి పార్కింగ్ ఏరియాను శుభ్రం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కత్తెర కదలికలో బతుకు చిత్రం

- క్షౌర వృత్తిదారుల కన్నీటి గాథలు
- ప్రభుత్వ సంక్షేమ ధైర్యం
- రూపాలు మార్చే చేతుల్లో కష్టాల నీడలు
- నేడు బార్బర్స్ డే ప్రత్యేక కథనం





హాస్పిటల్ ఏరియా : ముద్దవాలు మల్లేష్





అంబేద్కర్ సెంటర్ :ఐనవెల్లి శ్రీనివాస్

చర్ల, సెప్టెంబర్ 15 (విజన్ ఆంధ్ర): మనిషి బాహ్య సౌందర్యానికి, ఆత్మవిశ్వాసానికి జుట్టు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది,తలవెంట్రుకలను సరిదిద్దితే చాలు, వ్యక్తి రూపమే మారిపోతుంది, అలాంటి అందాన్ని అపురూపంగా తీర్చిదిద్ది, ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వులు పూయించేవారే క్షుర (క్షౌర) వృత్తిదారులు, కానీ కత్తెర, దువ్వెన పట్టుకుని రోజంతా శ్రమించే వీరి వెనుక అంతులేని కష్టాలు, కన్నీటి గాథలు దాగి ఉన్నాయి ఒకప్పుడు కేవలం కులవృత్తిగా సాగిన ఈ రంగం నేడు ఆధునికత సంతరించుకుంది, పట్టణాలు, గ్రామాల్లో సైతం ఏసీ సెలూన్లు వెలిశాయి. అయితే, పెద్ద పెద్ద సెలూన్లు పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని సామాన్య క్షవర వృత్తిదారులు చిన్నపాటి షాపుల నిర్వహణకే నానా ఇబ్బట్లు పడుతున్నారు, షాప్ అద్దెలు, కరెంట్ బిల్లులు, షేవింగ్ బ్లేడ్లు, కత్తెరలు, పౌడర్లు, లోషన్ల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, కానీ సామాన్యుల నుంచి వసూలు చేసే కటింగ్ రేట్లు మాత్రం ఆ స్థాయిలో పెరగడం లేదు, ఎంతో నైపుణ్యం ఉంటే తప్ప ఈ వృత్తిలో రాణించడం కష్టం, రోజంతా నిలబడి పనిచేయడం వల్ల కాళ్ల నొప్పులు, వెన్నునొప్పి, కీళ్ల వ్యాధులు వీరిని తీవ్రంగా వేధిస్తుంటాయి వీరి జీవితంలో సమయ పాలన చాలా కఠినంగా ఉంటుంది, ఉదయం దుకాణం తెరిచింది మొదలు రాత్రి పొద్దుపోయే వరకు క్షణం తీరిక ఉండదు, ముఖ్యంగా సెలవు దినాలు, పండగలు, పెళ్లిళ్ల సీజన్లలో వీరికి రాత్రింబవళ్లు తేడా ఉండదు, ప్రతీ గంటా కస్టమర్ల కోసం నిలబడాల్సిందే, పండగ రోజుల్లో తోటివారందరూ కుటుంబంతో కలిసి ఆనందంగా గడుపుతుంటే, ఈ వృత్తిదారులు మాత్రం రాత్రికి రాత్రులు నిద్రలేకుండా కస్టమర్లకు సేవలు అందిస్తుంటారు, కుటుంబానికి తగినంత సమయం కేటాయించలేని దుస్థితి వీరిది.

***వీరి ఆర్థిక పరిస్థితి రోజూ వచ్చే గిరాకీపైనే ఆధారపడి ఉంటుంది***

ఏ రోజు షాప్‌కు జనం వస్తారో, ఎంతొస్తుందో కచ్చితంగా చెప్పలేం. వర్షాకాలం, ఇతర కొన్ని ప్రత్యేక రోజుల్లో గిరాకీలు మందగిస్తే ఆ రోజు పూట గడవడం కూడా కష్టమవుతుంది, పెద్ద షాప్‌లలో పనిచేసే వారికి కొంత జీతం ఉన్నప్పటికీ, సొంతంగా చిన్న దుకాణాలు నడిపేవారు పూటగడవడానికే ఇబ్బంది పడుతుంటారు, పిల్లల చదువులు, ఆరోగ్య ఖర్చులకు సైతం అప్పులపాలు కావాల్సిన పరిస్థితులు వస్తుంటుంటాయి ఎంత కష్టం ఎదురైనా, కస్టమర్ల ముఖంలో సంతృప్తి చూసి వీరు తమ బాధలను మరిచిపోతుంటారు, రకరకాల స్వభావం కలిగిన మనుషులను రోజూ భరిస్తూ, చిరునవ్వుతో పనిచేయడం వీరి నైజం. అయితే శారీరక శ్రమకు తగిన ప్రతిఫలం దక్కకపోవడం నిరాశ కలిగిస్తోంది, సమాజంలో అందరి రూపం మార్చే వీరు తమ స్వప్నాల్లో మాత్రం సుఖసంతోషాలను నింపుకోలేకపోతున్నారు, ఈ కష్టజీవుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను అందిస్తోంది. క్షౌరశాలలకు ఉపాధిని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరాను అమలు చేస్తోంది, దీనివల్ల షాప్ నిర్వహణలో కరెంట్ బిల్లుల భారం చాలా వరకు తగ్గుతుంది,నాయిబ్రాహ్మణులు వంటి కులవృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు, చేయూత పథకాలను అందిస్తున్నాయి, వీటిని అర్హులైన వృత్తిదారులు మీ-సేవ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారా ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకోవడం ద్వారా లబ్ది పొందవచ్చు, విద్యుత్ రాయితీ కోసం సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల ద్వారా కులవృత్తి కేటగిరీ కింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, కష్టపడి పనిచేసే ప్రతి క్షుర వృత్తిదారుడికి తగిన గుర్తింపు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందినప్పుడే వారి కుటుంబాల్లో నిజమైన వెలుగులు నిండుతాయి.



ప్రస్తుతం నాయి బ్రాహ్మణుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది , కార్పొరేట్ సెలూన్లు పెడుతూ మా నాయి బ్రాహ్మణుల పొట్టలు కొడుతున్నారు, ప్రభుత్వ పథకాలు కూడా అంతంత మాత్రమే అందుతున్నాయి, మా జీవితాలలో వెలుగులు నిండాలి అంటే ప్రభుత్వాలు మరింత చేయుట అందించాలి.

**తోటపల్లి నరసింహారావు**

## ఆసుపత్రి బెడ్లపై కుక్కలు,,,

- తలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్కల దర్శనం
- బెడ్లపై పడుకున్న వైనం!
- సమయపాలన లేని వైద్య సిబ్బంది,

అదిలాబాద్ జిల్లా విజన్ ఆంధ్ర :తలమడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దారుణ పరిస్థితి నెలకొంది. రోగులు పడుకోవాల్సిన బెడ్లపై కుక్కలు పడుకుని దర్శనమిస్తున్న ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. దీంతో హాస్పిటల్ నిర్వహణ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హాస్పిటల్ లో ఒక్క అధికారి కూడా డ్యూటీలో లేరని ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి, డాక్టర్లు, నర్సులు సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి- ఎమర్జెన్సీ కోసం వచ్చిన రోగులు సిబ్బంది లేక తిరిగి వెళ్లిపోతున్న దుస్థితి నెలకొంది- పై అధికారులు, జిల్లా అధికారులు వస్తున్నారంటేనే భయంతో డ్యూటీ చేస్తున్నారే తప్ప, సాధారణ రోజుల్లో రోగులకు వైద్యం చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. పైన పటారం, లోన లొటారం అన్నట్లుగా వ్యవహరిస్తూ, కేవలం జీతం కోసమే డ్యూటీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి- మండల కేంద్రంలోనే ఈ దుస్థితి ఉంటే, మారుమూల గ్రామాలలోని గిరిజనులకు ఏ విధంగా వైద్యం అందుతుందో కళ్లకు కట్టినట్లు కనబడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్పిటల్ మొత్తం నిశ్శబ్దంగా ఉంటోందని, అమాయకులైన గిరిజనులను ఆసరా చేసుకుని సిబ్బంది ఇష్టానుసారంగా డ్యూటీలు ఎగ్గొడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలమడుగు



బెడ్ పై పడుకున్న కుక్కలు

బెడ్లపై కుక్కలు పడుకునే స్థాయికి దిగజారిన తలమడుగు ప్రభుత్వ హాస్పిటల్ పై జిల్లా కలెక్టర్ , ఐవీ&నూ వెంటనే ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని గిరిజన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఫోటోలు, వీడియోల ఆధారంగా విధులు సక్రమంగా నిర్వహించని డాక్టర్లు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వీలైతే ఇక్కడ ఉన్న సిబ్బందిని మొత్తం ట్రాన్స్ఫర్ చేసి, కొత్త సిబ్బందిని నియమించి, అందరికీ వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,



కాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న వైద్య సిబ్బంది,

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.